


APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త






సంపుటి : 01 సంచిక :88 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ సోమవారం - 05 - అక్టోంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు: మంత్రి నారాయణ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఏపీ ప్రభుత్వం



అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పందించారు. అమరావతిలో ఈరోజు ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే 123 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి నారాయణ వివరించారు. మిగతా..2లో

## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత



హైదరాబాద్, అక్టోబరు 3 : ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు. (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. చీఖీవీ, పథకాల కింద విత్తనాలను పంపిణీ చేస్తునట్లు వెల్లడించారు. మిగతా..2లో

## బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు: రామ్మోహన్ నాయుడు




- బీసీలకు అధికారం దక్కకూడదని వైసీపీ కుట్ర చేసిందన్న రామ్మోహన్ నాయుడు
- రిజర్వేషన్ల కోసం కూటమి ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడుతోందని వెల్లడి
- టీడీపీకి బీసీలు వెన్నెముక వంటివారని వ్యాఖ్య

అమరావతి : వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోవిందరావుతో కలిసి 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... బీసీలకు రాజ్యాధికారం దక్కకూడదనే ఉద్దేశంతోనే గతంలో వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుందని ఆరోపించారు.

## ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై

# సీఎం స్పెషల్ ఫోకస్

- ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- విజయవాడ అంబేడ్కర్ కళావేదికలో శనివారం జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు.




విజయవాడ, అక్టోబరు 3 : ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు. పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు. మిగతా..2లో

## ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం




- విజయవాడలో పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. కార్యక్రమానికి కార్పొరేట్ సీఈఓలు,
- యూనికార్న్ వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, ఐఐటీ డైరెక్టర్లు, ఐటీ నిపుణులు, విధాన నిర్ణేతలు హాజరయ్యారు.
- విజయవాడలో పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న మంత్రి లోకేశ్

## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం




- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన

ఢిల్లీ : దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని భారత వైమానికదళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెలిపారు. దేశానికి ప్రతి ఏటా 36-40 విమానాలు అవసరమని అన్నారు.

## కరవుతో అల్లాడుతున్న కర్ణాటకకు తక్షణమే సాయం చేయండి'

- ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ
- వర్షాలు లేక కరవుతో అల్లాడుతున్న కర్ణాటక రైతులకు సాయం చేయాలని విజ్ఞప్తి



ఢిల్లీ : వర్షాలు లేక కరవుతో అల్లాడుతున్న కర్ణాటకకు తక్షణమే సాయం అందించాలని విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఎక్స్ లో పోస్ట్ చేసిన ఈ 11 పేజీల ఈ లేఖలో, కర్ణాటకలో తీవ్రంగా నష్టపోయిన చిన్న, సన్నకారు రైతులకు తక్షణమే పరిహారం అందించాలంటూ ఖర్గే 6 కీలక అభ్యర్థనలు చేశారు.

"కర్ణాటకలో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సెప్టెంబర్ నాటికి వర్షపాతం లోటు 58 శాతం మేర ఉంది. దీనితో పంట నష్టం ఏర్పడి, లక్షలాది రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఏకంగా రూ.18,748.23 కోట్ల మేర రైతులకు నష్టం వాటిల్లినట్లు అంచనా. అయితే ఎన్ డీఆర్ ఎఫ్ , ఎస్ డీఆర్ ఎఫ్ ఫ్రేమ్ వర్క్ కింద కర్ణాటక రూ.3,705.30 కోట్ల మేర ఆర్థిక సాయాన్ని కోరింది. ఈ నేపథ్యంలోనే మేము ప్రధానమంత్రికి 6 నిర్దిష్టమైన అభ్యర్థనలు చేస్తున్నాం. అవి ఏమిటంటే, మిగతా..2లో

## మమతా బెనర్జీకి మరో షాక్- రెండు పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులను కోల్పోయిన టీఎంసీ

- మమత నేతృత్వంలోని టీఎంసీకి వరుస ఎదురుదెబ్బలు
- రెండు కీలక పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులకు దూరమైన తృణమూల్
- వారి స్థానంలో బీజేపీ, తృణమూల్ తిరుగుబాటు ఎంపీకి బాధ్యతలు




ఢిల్లీ : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. పార్టీలో చీలిక, అగ్రనేతలపై దాడులు, అలాగే కీలక నేతల రాజీనామాలతో సతమత మవుతున్న తృణ మూల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. రెండు కీలక పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులను తృణమూల్ కాంగ్రెస్ కోల్పోయింది. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శనివారం నాడు వివిధ శాఖలకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలను పునర్వ్యవస్థీకరించడంతో ఈ ఎదురుదెబ్బ మమతా పార్టీకి తగిలింది. వాణిజ్య వ్యవహారాల పార్లమెంటరీ మిగతా..2లో

## రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు




- నర్సాపూర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు
- రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
- ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా

హైదరాబాద్ మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్: రేవంత్ రెడ్డి

- ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి
- సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన




అమరావతి : డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.

## నా పోటీ హుజూర్‌నగర్ నుంచే.. వదంతులు నమ్మొద్దు



- వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేసిన ఉత్తమ్
- తుంగతుర్తి నియోజకవర్గానికి మారుతున్నాననే వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి
- కాళేశ్వరం డిజైన్ లో లోపాలు ఉంటే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి... తన నియోజకవర్గం మార్పుపై వస్తున్న వదంతులను మిగతా..2లో

## ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై సీఎం స్పెషల్ ఫోకస్

### ఆ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలి..

ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు. ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు. పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వెర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.

### చిన్నారులకు సీఎం అభినందనలు..

ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్‌ను కూడా సందర్శించారు. నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎంకు సదరు సంస్థ ప్రతినిధులు వివరించారు. స్వర్ణాంధ్ర-10 సూత్రాల అమల్లో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను ముఖ్యమంత్రికి వివరిస్తూ చిన్నారులు ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు. చిన్నారులతో కలిసి సీఎం చంద్రబాబు గ్రూప్ ఫొటో దిగారు.

## బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు: రామ్మోహన్ నాయుడు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై గతంలో కోర్టు తీర్పు ఇస్తే, దానిపై అప్పటి జగన్ ప్రభుత్వం ఎందుకు పోరాడలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు వైసీపీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోందని తెలిపారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. బీసీలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అని, తమది బీసీల పార్టీ అని అన్నారు. జగన్ అండ్ కో ఆటలు ఇకపై చెల్లవని హెచ్చరించారు.

## సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు: మంత్రి నారాయణ

ఇందుకోసం సుమారు రూ.2,000 కోట్లు కేటాయించామని, ఇందులో ఒక్క రాజమండ్రి అభివృద్ధి పనులకే రూ.1,000 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాలుగా ఉన్నప్పటికీ, పుష్కరాల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.5,350 కోట్ల నిధులు వినియోగించుకోకపోవడంతో నిలిచిపోయిన ప్రాజెక్టులను కేంద్రం సహకారంతో పునరుద్ధరిస్తామని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని ఐదు ఉత్తమ రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం అమరావతి అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 2028 చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 2027లో 12 రోజుల పాటు జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో రోడ్లు, ఘాట్లు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల పనులను వివిధ శాఖలు సమన్వయంతో చేపడుతున్నాయి.

## పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్: రేవంత్ రెడ్డి

"క్యూరియస్‌గా ఉండండి, జడ్జిమెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

## నా పోటీ హుజూర్‌నగర్ నుంచే.. వదంతులు నమ్మొద్దు: మంత్రి ఉత్తమ్

ఎవరూ నమ్మవద్దని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అంతమాత్రాన అక్కడి నుంచి పోటీ చేస్తాననడం అవాస్తవమని తెలిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణలో డిజైన్‌కు సంబంధించిన లోపాలుంటే, ఆ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అయితే, నిర్మాణ ఏజెన్సీల పరిధిలోకి వచ్చే సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని ఆయా సంస్థలే సొంత ఖర్చుతో సరిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు

పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు.

## వివాదం మోదీకి ముందే తెలుసు- ప్రధాని ఆదేశాలతోనే'

### ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు
### ప్రధాని మోదీకి విషయం తెలుసంటున్న జైరాం రమేశ్
### ఐటీ విభాగం అధికారిపై కాంగ్రెస్ కొత్త ప్రశ్నలు



పోర్టల్ వ్యవహారం గురించి ప్రధాని నరేంద్ర మోదీకి ముందే తెలుసని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వ్యక్తం చేసిన అభ్యంతరాలు కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ వరకు వెళ్లాయని ఆయన చెప్పారు. ఐశ్రీూ బాధ్యతలు ప్రధాని వద్ద ఉన్నందున, ఆ వ్యవహారం గురించి మోదీకి సమాచారం ఉండే అవకాశం ఉందని రమేశ్ పేర్కొన్నారు. అంతేకాదు, ఆ నిర్ణయాలు ప్రధాని దిశానిర్దేశంతోనే జరిగి ఉండొచ్చని ఆయన ఆరోపణలు చేశారు. అదే సమయంలో జులైలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు చెబుతున్న ఒక అధికారి ఇప్పటికీ ఎన్నికల సంఘం ఐటీ వ్యవహారాల్లో కీలక బాధ్యతల్లో ఉన్నారని జైరాం రమేశ్ ఆరోపించారు. ఆ అధికారిపై చర్యలు తీసుకోకుండా, ఆ తర్వాత జుజ ఐటీ విభాగాన్ని పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించారని ఆయన అన్నారు. ఆ అంశం కూడా ఎన్నికల సంఘంలో నిర్ణయాలు ఎలా తీసుకుంటున్నారనే దానిపై కొత్త ప్రశ్నలకు కారణమవుతోందని కాంగ్రెస్ చెబుతోంది.

### అసలు వివాదమేంటి?

ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లోకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు, ఆదేశాలపై కనీసం 14 సార్లు రికార్డులో అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఈ నివేదికల తర్వాత ఎన్నికల సంఘం సెప్టెంబర్ 26న కీలక సమావేశం నిర్వహించింది. అందులో ముగ్గురు ఎన్నికల కమిషనర్లు పాల్గొన్నారు. అనంతరం జుజ×చీవ్ వ్యవస్థను చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కమిటీకి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నేతృత్వం వహించనుండగా, లేదా చెందిన స్వతంత్ర నిపుణుడిని కూడా ఇందులో చేర్చనున్నారు.

### ఈసీ ఏం చెబుతోంది?

జుజ మాత్రం ఫీల్డ్ అధికారులకు వారి చట్టపరమైన అధికారాలకు అనుగుణంగానే జుజ×చీవ్‌లో పాత్ర ఆధారిత యాక్సెస్ ఉందని స్పష్టం చేసింది. సాఫ్ట్‌వేర్‌లో మరింత సౌలభ్యం అవసరమైతే వాటిని కూడా అమలు చేస్తామని తెలిపింది. ూ×=లో నోటీసులు అందుకున్న కొంతమంది ఓటర్లు తప్పనిసరిగా జు=ూ కార్యాలయానికి హాజరు కావాల్సిన అవసరం లేదని కూడా సెప్టెంబర్ 26న జుజ ప్రకటించింది. దీూలు వారి ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలు సేకరించి జుజ×చీవ్‌లో అప్‌లోడ్ చేస్తారు. తుది నిర్ణయం జు=ూ తీసుకుంటారని స్పష్టం చేసింది. ఇక ఎన్నికల సంఘంలోని భిన్నాభిప్రాయాలపై కూడా జుజ వివరణ ఇచ్చింది. ఒక సంస్థలో చర్చల సమయంలో సభ్యుల మధ్య భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం కావడం సాధారణమేనని, తమ ఆదేశాలన్నీ చట్టపరమైన విధానాలను అనుసరించే జారీ చేస్తున్నామని తెలిపింది. జుజ×చీవ్ వ్యవహారం ఇప్పుడు కేవలం సాఫ్ట్‌వేర్ సమస్యగా కాకుండా ఎన్నికల జాబితా నిర్వహణలో అధికారాలపై జరుగుతున్న పెద్ద చర్చగా మారింది. కాంగ్రెస్ ప్రధాని మోదీకి ఆ వ్యవహారం తెలుసని ఆరోపిస్తుండగా, ఎన్నికల సంఘం మాత్రం వ్యవస్థలో మార్పులు, సమీక్ష చర్యలు ఇప్పటికే చేపట్టినట్లు చెబుతోంది. దీంతో జుజ×చీవ్‌పై రాబోయే కమిటీ సమీక్ష, దాని నివేదిక కీలకంగా మారనుంది.

# ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం

మొదటి పేజి తరువాయి

అమరావతి : ప్రపంచానికి భారత్ మోడల్‌ను చూపిద్దామని అది అమరావతి నుంచే వస్తుందని ఐటీ శాఖ మంత్రి లోకేశ్ అన్నారు. ఆ సామర్థ్యం మనకు ఉందనే విషయాన్ని ప్రపంచంతో పాటు దేశంలోని యువతకూ చెబుదామని లోకేశ్ తెలిపారు. ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి ఊతమిచ్చేలా విజయవాడలో నిర్వహించిన పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సదస్సును ఆయన ప్రారంభించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో పాన్ ఐఐటీయన్స్, ఐఐటీ డైరెక్టర్లు, కార్పొరేట్ సీఈవోలు, యూనికార్న్ సంస్థల వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, ఐటీ నిపుణులు, విధాన నిర్ణేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 23 క్లస్టర్స్‌లో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరప్‌లకు వందేళ్లు పట్టిందని లోకేశ్ తెలిపారు. దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుందన్నారు. ఆ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ అందరికన్నా ముందుంటుందని చెప్పారు. 'త్రీ ఎస్'తో ముందుకు: స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే 'త్రీ ఎస్' మంత్రంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూసేలా ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశామని, ఒప్పందాలు చేసుకోవడంతో పాటు పరిశ్రమలు వాస్తవంగా ఏర్పాటయ్యేలా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సంస్కరణలను ప్రకటించడం మాత్రమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడం ముఖ్యమన్నారు. వ్యవసాయం, ఉద్యానవన రంగాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. "ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం. మరో పదేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తుంది. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తుంది. పారిశ్రామికవేత్తలంతా ఏపీ వైపు చూసేలా ఎకో సిస్టం అభివృద్ధి చేశాం. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. స్థిరమైన పాలనతోనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్ముతున్నాం" - లోకేశ్, మంత్రి డీప్‌టెక్‌కు రూ.500 కోట్ల నిధి: అమరావతి కేంద్రంగా శాశ్వత ప్రాతిపదికన పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటు చేయనున్నట్లు సదస్సులో వెల్లడించారు. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్లతో పాన్ ఐఐటీ ఆంధ్రా ఫండ్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 100 ఇండస్ట్రీ రీసెర్చ్ చైర్స్, 100 మంది సభ్యులతో గ్లోబల్ ఐఐటీ మెంటార్ నెట్‌వర్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్, అగ్రిటెక్, నీటి భద్రత తదితర అంశాలపై సదస్సులో చర్చలు జరిగాయి. చంద్రబాబు 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌కు యంగ్ అండ్ డైనమిక్ హార్డ్‌వేర్ తోడైందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రతి 100 రోజులకు అమరావతి నిర్మాణంలో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. పాన్ ఐఐటీ సదస్సుకు హాజరైన ప్రతినిధులు అమరావతి నిర్మాణ పనులను పరిశీలించాలని కోరారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. దేశంలోని 23 ఐఐటీల పూర్వ విద్యార్థులు అమరావతి వేదికగా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత

మొదటి పేజి తరువాయి

ఆయా ప్రాజెక్టుల్లో నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నీటి పారుదల ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను రైతన్నలు ఎంచుకోవాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. వేరుశనగలో నూతన విత్తన రకాలను అభివృద్ధి చేయాలని చెప్పుకొచ్చారు. ఇతర పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్ గెలలను వేగంగా ఫ్యాక్టరీలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నదాతలకు చెల్లింపులను త్వరితగతిన జరిగేలా చూస్తామని మాటిచ్చారు. నూనెగింజల విత్తనాల కోసం రూ.49.35 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.34.55 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 52,425 ఎకరాలకు 29,375 క్వింటాళ్ల విత్తనాలను ధ్రువీకరించినట్లు తెలిపారు.

### కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..

రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలను పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. వేరుశనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, నువ్వుల విత్తనాలను పంపిణీ చేస్తామని వివరించారు. పప్పుధాన్యాల కోసం రూ.34.60 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. 21 జిల్లాల్లో 29,008 క్వింటాళ్ల పప్పుధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తామని అన్నారు. శనగ, మినుము, పెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనాలకు 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల



విత్తనాలకు వందశాతం సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మమతా బెనర్జీకి మరో షాక్- రెండు పార్లమెంటరీ కమిటీల చైర్మన్ పదవులను కోల్పోయిన టీఎంసీ

మొదటి పేజి తరువాయి

కమిటీ ఛైర్మన్‌గా టీఎంసీకి చెందిన డోలా సేన్ స్థానంలో బీజేపీ నేత సుధాన్షు త్రివేది నియమితులయ్యారు. అలాగే రసాయనాలు, ఎరువుల కమిటీ ఛైర్మన్‌గా టీఎంసీలోని అసమ్మతి వర్గానికి చెందిన కకోలి ఘోష్ దస్తీదార్ ఎంపికయ్యారు. టీఎంసీ నేత కీర్తి ఆజాద్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. పరిశ్రమల కమిటీకి తిరుచి శివ (డీఎంకే), ఆహారం, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ కమిటీకి కె. కనిమొళి (డీఎంకే) మరోసారి ఛైర్మన్లుగా నియమితులయ్యారు. బీజేపీ మిత్రపక్షాలైన జేడీయూ, శివసేన, తెదేపాలకు చెందిన నాయకులు కూడా వివిధ పార్లమెంటరీ కమిటీల అధిపతులుగా కొనసాగుతున్నారు.

### కమిటీలకు ఛైర్మన్లుగా కాంగ్రెస్ సీనియర్ నేతలు

కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా, మరో అగ్రనాయకుడు చరణ్‌జిత్ సింగ్ చన్నీ వ్యవసాయ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. విద్య, మహిళలు, పిల్లలు, యువజన వ్యవహారాల కమిటీకి హస్తం పార్టీ నాయకుడు ముకుల్ వాస్నిక్, అలాగే ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీకి సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ వర్మ ఛైర్మన్లుగా ఉన్నారు. రక్షణ శాఖ కమిటీకి బీజేపీకి చెందిన రాధా మోహన్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. రవాణా, టూరిజం, సాంస్కృతిక కమిటీ ఛైర్మన్‌గా జేడీయూకి చెందిన సంజయ్ కుమార్ ఝా తిరిగి నియమితులయ్యారు. ఇంధన శాఖ కమిటీ అధిపతిగా శివసేనకు చెందిన శ్రీరంగ బర్నే కొనసాగుతున్నారు. ప్రజా ఫిర్యాదులు, న్యాయం, చట్టం కమిటీ



ఛైర్మన్‌గా కమలం పార్టీ నాయకుడు సుజీత్ కుమార్ నియమితులయ్యారు. గతంలో ఈ కమిటీ ఛైర్మన్‌గా బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ ఉండేవారు. బొగ్గు, గనులు, ఉక్కు శాఖ కమిటీ అధిపతిగా మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తిరిగి నియమితులయ్యారు. జలవనరుల కమిటీ ఛైర్మన్‌గా బీజేపీకి చెందిన రాజీవ్ ప్రతాప్ రూడీ కొనసాగుతున్నారు. కమలం పార్టీ నేత భర్తృహరి మహతాబ్ ఆర్థిక వ్యవహారాల కమిటీకి అధిపతిగా కొనసాగుతుండగా, అదే పార్టీకి చెందిన రాధా మోహన్ దాస్ అగర్వాల్‌ను హోం వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. బీజేపీ సీనియర్ నేత నిశికాంత్ దూబేకు సమాచార ప్రసార, సాంకేతికత కమిటీ అధిపతిగా మరోసారి అవకాశం దక్కింది. మేధా విశ్రామ్ కులకర్ణికి సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల కమిటీ ఛైర్‌పర్సన్‌గా మరోసారి అవకాశం కల్పించారు. రైల్వే కమిటీ ఛైర్‌పర్సన్‌గా సీఎం రమేశ్ స్థానంలో బీజేపీకి చెందిన సుధీర్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ కమిటీ అధిపతిగా కాంగ్రెస్‌కు చెందిన సప్తగిరి శంకర్ ఉలక తిరిగి నియమితులయ్యారు.

### రాహుల్, ప్రియాంక ఏయే కమిటీల్లో సభ్యులంటే?

ఈ ఏడాదికి గానూ పార్లమెంటరీ స్థాయీ కమిటీలను రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు. ప్రతి కమిటీలోనూ లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. పలు కమిటీలలో ఇంకా కొన్ని ఖాళీలు ఉన్నాయి. రక్షణ కమిటీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యుడిగా ఉన్నారు. హోం వ్యవహారాల కమిటీలో ప్రియాంక గాంధీ వాద్రా సభ్యురాలిగా ఉన్నారు.

### సుప్రీంకోర్టుకెక్కిన టీఎంసీ పేరు, గుర్తు వివాదం

మరోవైపు, బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య కొనసాగుతున్న పార్టీ పేరు, గుర్తు వివాదం ఇటీవలే సుప్రీంకోర్టుకు చేరింది. ఈ క్రమంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలను ఇచ్చింది. ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పేరు, పూలు-గడ్డి గుర్తు ఎవరికి చెందాలన్న విషయాన్ని ఎన్నికల సంఘం నిర్ణయించాల్సి ఉందని తెలిపింది. ఆ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేసేందుకు ఈసీకి సుప్రీంకోర్టు కాలపరిమితిని కూడా విధించింది. టీఎంసీ పేరు, గుర్తుపై ఉన్న వివాదానికి సంబంధించి ఎన్నికల సంఘం ముందు ఇరు వర్గాలు తమ వాదనలు వినిపించాలని, అవసరమైన పత్రాలను అందించాలని సూచించింది. అందుకోసం నాలుగు వారాల గడువునిచ్చింది. టీఎంసీ ఇరు వర్గాలు తమ వాదనలు పూర్తి చేసిన తర్వాత ఎన్నికల సంఘం మూడు నెలల్లోగా తుది నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది.

# కరవుతో అల్లాడుతున్న కర్ణాటకకు తక్షణమే సాయం చేయండి'

మొదటి పేజి తరువాయి

తక్షణమే పంట నష్టం అంచనాలు వేయించాలి. ఇందుకోసం క్షేత్రస్థాయిలో కరవు నష్టాన్ని అంచనా వేసి, దానిని ధ్రువీకరించడానికి, ప్రత్యేకంగా కల్యాణ కర్ణాటకను సందర్శించడానికి ఒక కేంద్ర బృందాన్ని నియమించాలి. రూ.3,705.30 కోట్లను వెంటనే విడుదల చేయాలి. ఎన్ డీఆర్ ఎఫ్ , ఎస్ డీఆర్ ఎఫ్ నిబంధనల కింద కర్ణాటక కోరిన మొత్తాన్ని ఎలాంటి కోతలు లేకుండా వెంటనే విడుదల చేయాలి" అని ఖర్గే ఆ లేఖలో పేర్కొన్నారు.

### రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ

చిన్న, సన్నకారు రైతులకు రక్షణ కల్పించాలని, అర్హులైన ప్రతి రైతుకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఖర్గే కోరారు. ఇందుకోసం కాలం చెల్లిన 2015-16 వ్యవసాయ గణాంకాల ప్రకారం కాకుండా, కర్ణాటక నవీకరించిన భూమి రికార్డు ఆధారంగా రైతులకు ఇచ్చే ఇన్ పుడ్ సబ్సిడీ లెక్కించాలని ఆయన ప్రధాని మోదీని కోరారు. తక్షణమే రాష్ట్రంలోని కరవు జిల్లాలను ప్రకటించాలని, ప్రస్తుతం క్షేత్రస్థాయి పరిశీలనలో ఉన్న 11 అదనపు తాలూకాలను, వాటితోపాటు అర్హత ఉన్న ఇతర తాలూకాలను కూడా ఇందుకోసం పరిగణనలోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కావేరి నది సహా జలవిద్యుత్ కేంద్రాల పరీవాహక ప్రాంతాల్లో నీటి మట్టాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, తాగు నీటి భద్రత కల్పించాలని ఖర్గే కోరారు. కర్ణాటకలో 31 లక్షలకు పైగా రైతు కుటుంబాలు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని, రాజకీయాలకు అతీతంగా అత్యవసరంగా, న్యాయబద్ధంగా సహాయం అందించాలని ఖర్గే ప్రధాని మోదీని కోరారు. ఇది ఒక మానవీయ బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. "భారత ప్రభుత్వం అత్యవసరంగా, మానవతా దృక్పథంతో స్పందించి, కరవు ప్రభావితమైన లక్షలాది మంది పౌరులకు అత్యవసరమైన ఆహారం, నీరు, జీవనోపాధి, పశువులకు పశుగ్రాసం అందించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఖర్గే అన్నారు. ఇదే విషయాన్ని తాను కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కూడా లేఖ ద్వారా తెలియజేశానని ఆయన పేర్కొన్నారు.

### మా దృష్టి కరవు బాధితులపైనే ఉంది!

మరోవైపు మహారాష్ట్రలో నెలకొన్న కరవు పరిస్థితులపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తమ పార్టీ దృష్టి పూర్తిగా మహారాష్ట్రలో కరవు బారిన పడిన ప్రజలకు సహాయం చేయడంపైనే ఉందని ఉన్నారు. మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరవు నెలకొంది. వర్షాలు లేక, తాగు, సాగు నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. అందుకే కరవు ప్రభావిత ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కూలీలకు, ఇతరులకు తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే శరద్ పవార్ వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 3న ప్రధాని మోదీ బారామతిని సందర్శించనున్నారని, తమ ప్రభుత్వం దృష్టి కరవు బాధితులకు సాయం చేయడంపైనే నెలకొని ఉందన్నారు.

### రైతు రుణాలు మాఫీ చేయండి!

అంతకు ముందు సెప్టెంబర్ 28న ఎన్ సీపీ-ఎస్ పీ ఎమ్మెల్యే



రోహిత్ పవార్ మహారాష్ట్ర కరవు పరిస్థితి, 1972 నాటి కంటే దారుణంగా ఉందని అన్నారు. అందువల్ల రైతులు, వ్యవసాయ కూలీలకు తక్షణ సాయం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సదరు రైతుల నుంచి రుణ వసూళ్లు నిలిపివేయాలని, పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఎటువంటి రాయితీలు కల్పించని పక్షంలో రైతుల విద్యుత్ బిల్లులను పూర్తిగా మాఫీ చేయాలన్నారు. అలాగే కరవు ప్రభావిత ప్రాంతాల్లోని విద్యార్థుల పాఠశాల ఫీజులను రద్దు చేయాలని రోహిత్ పవార్ ప్రభుత్వాన్ని కోరారు. ఆవులు, ఎద్దులు, గొర్రెలు, మేకల మొదలైన పశువులు ఉన్న రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందించాలన్నారు. ఈ సందర్భంగా రోహిత్ పవార్ మహారాష్ట్ర ప్రభుత్వంపైనా సునిశిత విమర్శలు చేశారు. కరవు సహాయంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, జలవనరుల శాఖామంత్రి గిరీశ్ మహాజన్ భిన్నమైన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. తాము వెంటనే సహాయం చేస్తామని సీఎం చెబుతుంటే, ఒక విధానం ప్రకారం సాయం చేస్తామని మంత్రి గిరీశ్ అంటున్నారని ఎద్దేవా చేశారు.

# వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం

ప్రణాళిక ప్రకారం పనులు జరిగితే ఈ ఆర్థిక సంవత్సరంలోనే మల్టీరోల్ ఫైటర్ జెట్ ఒప్పందం ఖరారు కావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ధరల చర్చలు, ఇతర కీలక అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని వివరించారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే వైమానిక దళం మరో ప్లాట్‌ఫామ్‌ను కొనుగోలు చేయాల్సి రావొచ్చని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరిగిన ఐఏఎఫ్ వార్షిక మీడియా సమావేశంలో ఏపీ ఏపీ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది. రష్యా సు-57ను ప్రతిపాదించింది. కానీ దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సకాలంలో విమానాల అప్పగింత, కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధరించడానికి అన్ని ప్రధాన విమాన ప్రోగ్రామ్‌లను 'సమగ్ర దేశ విధానం' ద్వారా చేపట్టాల్సిన అవసరం ఉంది. వాయుసేన వద్ద ఉన్న విమానాల సంఖ్యను పెంచుకోవాలనుకుంటున్నాం. ఐఏఎఫ్‌ను ఆధునీకరిస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా భారత వైమానిక దళాన్ని బలోపేతం చేస్తాం. ఏఐ ఆధారిత వాయుసేన ఉండాలి. మొత్తం పోరాట సంసిద్ధతకు రక్షణ రంగంలో స్వయం సమృద్ధి చాలా కీలకం"

### స్మిత్ మచ్చర్‌పై ప్రశంసలు

హైదరాబాద్ హీరో కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ఏపీ సింగ్ ప్రశంసలు కురిపించారు. విమానంలో స్మిత్ మచ్చర్ అసాధారణమైన శారీరక, మానసిక ధైర్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. ప్రత్యేక డ్రోన్ దళాన్ని ఏర్పాటు చేయాలని తాము ఇంకా నిర్ణయించలేదని ప్రకటించారు. భారత వైమానిక దళం విషయంలో డ్రోన్లు అనేవి విప్లవాత్మక మార్పును తెచ్చేవి కావని, అవి క్రమంగా జరుగుతున్న పరిణామంలో భాగం మాత్రమేనని చెప్పారు. తాము డ్రోన్లు, లోయిటరింగ్ మ్యునిషన్స్ (లక్ష్యం వద్ద వేచి ఉండి దాడి చేయగల ఆయుధాలు) సంఖ్యను వైమానిక దళంలో పెంచుతున్నామని వివరించారు. వీటికి ప్రత్యేకమైన డ్రోన్ దళం అవసరమని తాను భావించడం లేదన్నారు. ఆధునిక సైనిక కార్యకలాపాల్లో మానవ రహిత వైమానిక వ్యవస్థలు లోయిటరింగ్ మ్యునిషన్స్ వినియోగం పెరుగుతున్న తరుణంలో ఐఏఎఫ్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత వైమానిక దళానికి డ్రోన్లు విప్లవాత్మకం కాదు. అవి కేవలం పరిణామక్రమంలో వస్తున్న మార్పులు. ప్రత్యేక డ్రోన్ దళాన్ని ఏర్పాటు చేయం. డ్రోన్లు, లోటరింగ్ మ్యూనిషన్స్ విడివిడిగా కాకుండా ఇతర ఆయుధాలు, ప్లాట్‌ఫారమ్‌లతో కలిసి సమన్వయంగా పనిచేసినప్పుడే ఎక్కువ ప్రభావం చూపుతాయి. వైమానిక దళంలో డ్రోన్లు, లోయిటరింగ్ మ్యూనిషన్స్ సంఖ్యను పెంచుతున్నాం. వాయుసేనకు ప్రత్యేక డ్రోన్ దళం అవసరం లేదు. అవి ఒకే వ్యవస్థలో భాగంగా ఉండాలి. వాయుసేనలో డ్రోన్ సామర్థ్యాలు గత కొన్నేళ్లుగా ఉన్నాయి. ప్రస్తుతం వాటి సంఖ్యను, రకాలను, సామర్థ్యాలను మాత్రమే విస్తరిస్తున్నాం. ప్రత్యేక డ్రోన్ దళం కంటే ప్రస్తుత వాయుసేన వ్యవస్థలోనే డ్రోన్లు భాగం కావాలని, అప్పుడే సమష్టిగా ఆపరేషన్లు నిర్వహించడం సాధ్యమవుతుంది" అని తెలిపారు.

# నూతనంగా తయారవుతున్న లేఅవుట్లు పుట్టగొడుగుల వెలుస్తున్న లేఅవుట్లు

అవనిగడ్డ అక్టోబర్ 4 శ్రీ వార్త ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు లేకుండా నిర్మాణం అవుతున్న లేఅవుట్.

లోతట్టు ప్రాంతం, సి ఆర్ జెడ్ ప్రాంత పరిధి, ఇటీవల వరదలకు సుమారు 7 అడుగుల లోతు నీటిలో మునిగిన వెంచర్లు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వ అధికారులు ఇదేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఇదే అదునుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాసులు సంపాదించుకునేందుకు ప్రజలను ఏమార్చి అనుమతులు లేని లేఅవుట్ స్థలాలు అమ్మకాలు కొనసాగించడం గమనార్హం. మండల పరిధిలోని పాత ఎడ్ల లంక. పులిగడ్డ. రామకోటి పురం తో పాటు అవనిగడ్డ శివారు కొత్తపేట పరిధిలోని మండలి పురానికి వెళ్లే రహదారి పక్కన నూతనంగా లేఅవుట్లు గెలుస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు ఇవి ఏమీ పట్టనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతూ అమాయకులను దోచుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు విజయవాడ. విశాఖపట్నం. రేపల్లె. గుంటూరు తదితర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి భూములను కొనుగోలు చేసి ఏ విధమైన అనుమతులు తీసుకోకుండగానే లేఅవుట్ స్థలాల అమ్మకాలను కొనసాగిస్తున్నారు. దీనిపై రెవెన్యూ పంచాయతీ అధికారులు దృష్టిపెడతారో లేదో వేచి చూడాలి. మరో రెండు రోజుల వ్యవధిలో పూర్తి వివరాలతో కథనం రానుంది,

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం.... జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ శ్రీ వార్త న్యూస్:జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను అక్టోబర్ 5, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు.ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా ఎవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై కమిషన్ సభ్యురాలి పర్యటన 06, 07 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో పలు సంస్థల తనిఖీ



విజయవాడ శ్రీ వార్త న్యూస్: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి కె.జి. పద్మలత అక్టోబర్ 06,07 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నారు.జిల్లాలో బాలల హక్కుల చట్టాల అమలు, సంక్షేమ పథకాల తీరును పరిశీలించేందుకు ఆమె ఈ పర్యటన చేపట్టనున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి శ్రీమతి షేక్ రుక్సానా సుల్తానా బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 06న అంగన్‌వాడీ కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు మరియు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలను కమిషన్ సభ్యురాలు సందర్శించి పరిశీలిస్తారు. అనంతరం ప్రభుత్వ బాలుర వసతి గృహ లను తనిఖీ చేస్తారు.అక్టోబర్ 07న సంరక్షణ కేంద్రాల సిబ్బందితో బాలల హక్కులు, అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమలపై సమీక్షా నిర్వహిస్తారు. తరువాత కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శిస్తారు. అక్కడ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు.కమిషన్ సభ్యురాలి పర్యటనలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులను ఆదేశించింది. కేటాయించిన విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష



గుంటూరు, అక్టోబర్ 4, శ్రీ వార్త న్యూస్:గుంటూరు జిల్లా తెనాలి బుర్రిపాలెం నందు పేదలకు ఇళ్ల పట్టాభిషేకం కార్యక్రమంలో పీఎం ఈవై గ్రామీణ్ 2.0 క్రింద మూడు లక్షల నిర్మాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, కేంద్ర మంత్రివర్యులు శివరాజ్ చౌహాన్ ని హెలిపాడ్ వద్ద రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ జనాబ్ షేక్ హసన్ భాష మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించి పుష్ప గుచ్చాలను అందజేశారు.



ఈ సందర్భంగా చంద్రబాబు హసన్ భాషను కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ కు పరిచయం చేశారు.అనంతరం సమావేశంలో కూటమి నాయకులతో కలిసి సమావేశంలో హసన్ భాషా పాల్గొన్నారు.

# సీమకు నీళ్లు వస్తుంటే వైసీపీకి ఎందుకు ఉలికిపాటు ..? టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం. ఎస్. బేగ్



విజయవాడ, అక్టోబర్ 4, శ్రీ వార్త న్యూస్:రైతుల ప్రయోజనాల కోసం సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్న కూటమి ప్రభుత్వం.రాయలసీమ రైతుల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తుంటే వైసీపీ నేతలు అనవసర ఆరోపణలు చేయడం దురదృష్టకరమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ అన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఎంత ఖర్చు చేశారు ? ఎన్ని ప్రాజెక్టులను పూర్తి చేశారు ? పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారు ? అనే విషయాలను జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం రాబోయే మూడేళ్లలో 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులను సుమారు రూ.35,000 కోట్లతో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హంద్రీ--నీవా, వెలిగొండ, పోలవరం తదితర కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రాయలసీమను కేవలం కరువు ప్రాంతంగా కాకుండా దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసి, సాగునీటితో పాటు ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతుల ద్వారా రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అని ఎం.ఎస్. బేగ్ తెలిపారు.రైతులకు కావాల్సింది రాజకీయ ఆరోపణలు కాదు, సాగునీరు కావాలి, రాయలసీమకు కావాల్సింది అడ్డంకులు కాదు --- ప్రాజెక్టుల పూర్తిచేయడం, రాయలసీమకు నీళ్లు తెచ్చే ప్రభుత్వానికి అండగా నిలవాలి, నీటి ప్రాజెక్టులను అడ్డుకునే రాజకీయాలకు ప్రజలు చెక్ పెడతారని ఎం.ఎస్. బేగ్ అన్నారు.రాయలసీమకు నీళ్లు తెచ్చేది - వాటర్ మ్యాన్ నారా చంద్రబాబు నాయుడు, అడ్డుకునేది - గొడ్డలి మ్యాన్ జగన్ రెడ్డి.వాటర్ మ్యాన్ కావాలో, గొడ్డలి మ్యాన్ కావాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని ఎం.ఎస్. బేగ్ స్పష్టం చేశారు.

## మల్లమ్మకుంట రైతులకు నష్టపరిహారం పెంపుపై సీఎం సానుకూల స్పందన

**రైతుల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన మాజీ ఎమ్మెల్యే**

**సంపత్‌కుమార్‌ప్రస్తుత ఎకరాకు రూ.16.50 లక్షల పరిహారాన్ని మరింత పెంచాలని**

**డిమాండ్‌భూములు కోల్పోయే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ**

అలంపూర్ నియోజకవర్గంలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద నిర్మించనున్న మల్లమ్మకుంట జలాశయం భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్‌కుమార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిన ఎకరాకు రూ.16.50 లక్షల నష్టపరిహారాన్ని మరింత పెంచి రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. సంపత్‌కుమార్ విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ భూములు కోల్పోయే రైతులకు ఇబ్బంది కలగకుండా తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మల్లమ్మకుంట జలాశయం నిర్మాణంతో అలంపూర్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో సంపత్‌కుమార్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి అభినందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి పాల్గొన్నారు.

## మల్లమ్మకుంట బాధిత రైతులకు ఎకరాకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలి

**మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని భీమ్ ఆర్మీ డిమాండ్**

**భూములు కోల్పోతున్న తనగల రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి**

**రైతుల హక్కుల కోసం అండగా ఉంటామని భీమ్ ఆర్మీ హామీ**

: మల్లమ్మకుంట జలాశయం నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న తనగల గ్రామ రైతులకు ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని భీమ్ ఆర్మీ డిమాండ్ చేసింది. ఈ మేరకు తనగల రైతులతో కలిసి భీమ్ ఆర్మీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ భూములను కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ పరిహారంతో సరిపెట్టకుండా భూమి విలువ, భూమి రకం, సాగు పరిస్థితులు, ప్రస్తుత మార్కెట్ విలువ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి పరిహారం నిర్ణయించాలని, కనీసం ఎకరాకు రూ.30 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోవడంతో రైతులు తమ జీవనాధారాన్ని కోల్పోతున్నందున వారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్య పరిష్కారం అయ్యే వరకు భీమ్ ఆర్మీ వారి తరఫున అండగా నిలిచి పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మాచర్ల ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు మెల్లె చెరువు వర్షిత్, తనగల గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య సిలిండర్ ధర పెంపు సామాన్యులపై మోయలేని భారం

**పెంచిన రూ.69ను వెంటనేఉపసంహరించుకోవాలి: సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్..**

:వాణిజ్య సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ.69 ధర పెంచడం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని అదనపు భారాన్ని మోపినట్లేనని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. పెంచిన వాణిజ్య సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేటలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. రానున్న పండగల సీజన్‌లో వాణిజ్య గ్యాస్ ధరల పెంపువినియోగదారులకు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తుందని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యుడి ఇంటి బడ్జెట్ తలకిందులవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయాలు పెరగకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదును చూసి వివిధ రూపాల్లో అదనపు భారాలు మోపడం దుర్మార్గమని విమర్శించారు.వాణిజ్య సిలిండర్ ధర పెరిగితే దాని భారం చివరకు ప్రజలపైనే పడుతుందని అన్నారు. గ్యాస్ ధరల పెంపుతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ దుకాణాల్లో ధరలు మరింత పెరిగి సామాన్యులకు అల్పాహారం, భోజనం కూడా అందుబాటులో లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలపై పెరుగుతున్న భారాలను దృష్టిలో పెట్టుకుని వాణిజ్య సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, కౌలూరి రామకృష్ణ, పతంజలి, వెంకటేశ్వరరావు, రవి, శ్రీరామ్ మూర్తి, దుర్గయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డిఎల్పిఓ బండి దేవకి దేవి పై తెలంగాణ చీఫ్ సెక్రటరీ కి ఆర్టిఐ దరఖాస్తు

**ఆర్టిఐ అప్పీలు పై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ లో హియరింగ్**

**నోటీసు పంపడానికి టైం లేదు అనే వార్త కథనం ఆర్టిఐకి కారణమా..!**

కరీంనగర్ జిల్లాకు చెందిన పల్లెల దేవరాజు పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారిగా బండి దేవకి దేవి విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఒక ఫిర్యాదు పై విచారణ అధికారిగా పెద్దపల్లి డిఎల్పిఓ బండి దేవకి దేవిని నియమించారు. ఆ విచారణ చేయడానికి ముందు ఫిర్యాదుదారుడి కి నోటీసు పంపాలి కానీ బండి దేవకి దేవి అలా నోటీసు పంపకుండా పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ద్వారా ఫిర్యాదుదారుడికి ఫోన్ చేయించి నోటీసు పంపడానికి టైం లేదు విచారణకు రమ్మంటున్నారు డిఎల్పిఓ మేడం అని ఫోన్లో చెప్పించడం పై ఆ ఫిర్యాదుదారుడు నోటీస్ పంపిస్తేనే వస్తానని లేకుంటే రానని ఫోన్ లోనే చెప్పేశారు ఆ తర్వాత రోజు నోటీస్ పంపడానికి టైం లేదు విచారణకు రావాలంటున్న పెద్దపల్లి డిఎల్పిఓ దేవకి దేవి అనే వార్త కథనం వచ్చింది. అట్టి వార్త కథనం తో పాటు మరికొన్ని అంశాలతో బండి దేవకి దేవి పై 6 అంశాలతో కూడిన ఆర్టిఐ దరఖాస్తును తేదీ 23 మార్చ్ 2026 రోజున తెలంగాణ చీఫ్ సెక్రటరీ కి పంపించారు. వారు అట్టి దరఖాస్తును కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ తెలంగాణ కి బదిలీ చేశారు. మళ్లీ మొదటి అప్పీలు తేదీ 4 మే 2026 రోజున దరఖాస్తు చేయడం జరిగింది. అయినప్పటికీ తాను కోరిన పూర్తి సమాచారం రాలేదని అసంతృప్తి సమాచారం మాత్రమే పంపించారని వ్యక్తం చేస్తూ పల్లెల దేవరాజు మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కు రెండవ అప్పీలు 10 జూన్ 2026 రోజున దరఖాస్తు చేశారు. అట్టి అప్పీలు పై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ తేదీ 07 అక్టోబర్ 2026 రోజున హియరింగ్

# ప్రభుత్వ భూములను తక్షణమే నిరుపేదలకు కేటాయించాలి

ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ భూములను ప్రభుత్వ అధికారులు గుర్తించి,అర్హులైన పేదలకు వ్యవసాయ భూములను, మరియు నివేషణ స్థలాలను కేటాయించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇల్లంద గ్రామంలో ఎప్పటినుండో అసైన్డ్,హరిజన ఆబాది, మరియు ఇతర ప్రభుత్వానికి సంబంధించిన భూములను ఆక్రమించుకున్న వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు అట్టి భూమిని ఇదే గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున కోరుతున్నామని,ఈ విషయంపై సంబంధిత అధికారులు ఏమాత్రం ఆలస్యం చేసిన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా ఇన్చార్జి తాటికాయలు వివేకానంద, మరియు ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శంఖారావాన్ని విజయవంతం చేయండి: శివాజీ సేన

హిందూ సమాజంలో చైతన్యం, ఐక్యత కోసం నిర్వహిస్తున్న హిందూ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివాజీ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వన్నారం అక్షయ్ పిలుపునిచ్చారు.రామడుగు చత్రపతి శివాజీ సర్కిల్ వద్ద హిందూ శంఖారావం పోస్టర్‌ను ఆర్ఎస్ఎస్ ప్రముఖులు కలిగేటి ఎల్లయ్య, తిరుమలాపూర్ సర్పంచ్ మోడీ రవీందర్ ఆవిష్కరించారు. వన్నారం అక్షయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంగళవారం ఉదయం 11 గంటలకు వైశ్య భవన్‌లో హిందూ శంఖారావం నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి కొండగట్టు గిరిప్రదక్షిణ స్థాపకులు శ్రీ ఆత్మారాం సురేష్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై సందేశం ఇవ్వనున్నారని, ఆంజనేయ స్వామికి ఫల పంచామృత అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో శివాజీ సేన నాయకులు, కార్యకర్తలు ప్రవీణ్, పురెళ్ల రాజశేఖర్, సిరిపురం సాగర్, వేముల రమేష్, కారుపాకల నరేష్, ఎడవల్లి లక్ష్మణ్, వీర్ల రామచంద్రరావు, జాడి వంశీ, ఉత్తం సాయి, పల్లాటి అభి, కట్ట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్, బొత్సలను విమర్శించడం బడ్డుకొండకు సరికాదు

**నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుపై బెల్లాన చంద్రశేఖర్ విమర్శలు**

విజయనగరం,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణలను విమర్శించడం నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు తగదని విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఆదివారం విజయనగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడ్డుకొండ అప్పలనాయుడును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జగన్ తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. గతంలో బడ్డుకొండకు నెల్లిమర్ల ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంలో జగన్‌తో పాటు బొత్స సత్యనారాయణ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.2019 ఎన్నికల్లో నెల్లిమర్ల అసెంబ్లీ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొందని, పార్టీ సీనియర్ నాయకుడు దివంగత పెనుమత్స సాంబశివరావు రాజు కుటుంబానికి కాకుండా బడ్డుకొండకు అవకాశం కల్పించారని తెలిపారు. అలాగే బడ్డుకొండ రాజకీయ ఎదుగుదలకు బొత్స సహకరించారని పేర్కొన్నారు.బడ్డుకొండ వ్యవహారశైలి కారణంగా నెల్లిమర్లలో పలువురు ముఖ్యమైన నాయకులు పార్టీని వీడారని విమర్శించారు. రాజకీయాలు నియంతృత్వ ధోరణిలో కాకుండా గౌరవప్రదంగా ఉండాలని హితవు పలికారు. పార్టీ విశ్వసనీయతకు ప్రాధాన్యత ఇస్తుందని, ఎంతటి వారైనా పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే జగన్ బడ్డుకొండ అప్పలనాయుడును పార్టీ నుంచి సస్పెండ్ చేశారని బెల్లాన చంద్రశేఖర్ వెల్లడించారు.ఈ సమావేశంలో శాసనమండలి సభ్యుడు పెనుమత్స సురేష్ బాబు, నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గదుల సన్యాసి నాయుడు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.తేదీ, వారపు రోజును సరిచేయండిపత్రికా భాషను మరింత తటస్థంగా మార్చండి

## ముఖ్యాంశాలతో వార్తను కుదించండి మానవత్వం చాటుకున్న మల్లంపల్లి ఆటో యూనియన్

కష్టకాలంలో తోటి సభ్యుడికి అండగా నిలిచి మల్లంపల్లి శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. యూనియన్‌కు చెందిన మెకానిక్ బుచ్చన్న కష్టాల్లో ఉన్న విషయం తెలుసుకున్న సభ్యులు స్పందించి, తమ వంతు సహాయంగా రూ.10 వేల నగదు అందించడంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే సంఘం అసలైన బలమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఆటో కార్మికులు, మెకానిక్‌లు పరస్పరం సహకారంతో ముందుకు సాగాలని, ఎవరికి ఏ కష్టం వచ్చినా సంఘం తరఫున అండగా నిలుస్తామని తెలిపారు. కష్టాల్లో ఉన్న బుచ్చన్నకు తమ సహాయం కొంతమేరైనా భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మంద కుమార్, కొంగరి నరేందర్, మంద కొమ్మాలు, కోయిల శ్రీనివాస్, ఎంపెల్లి ఎల్లయ్య, ప్రస్తుత అధ్యక్షులు భాషబోయిన సురేష్, ఉపాధ్యక్షులు కొంగరి రమేష్, సలహాదారులు మహ్మద్ ఆఫ్రిద్, ఎండీ అజ్జి, ఎండీ రాజు, ఎండీ షఫీ, కతోజు మురళి, రాపర్తి అనిల్, వరికిల శివాజీ, ఎండీ యాకూబ్ పాషా, జోగు శీను, అందే రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమాజంపై ఇంకెన్నాళ్లు ఈ దాడులు ఆపకపోతే ప్రతిదాడులు తప్పవు

**తెలంగాణ అంబేద్కర్ సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా కూడలిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకూ దళిత సమాజంపై కుల దురహంకార దాడులు మితిమీరిపోతున్నాయని, ఇటువంటి చర్యలను ఇకపై ఉపేక్షించేది లేదని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దళితులపై దాడులు కొనసాగితే ప్రజాస్వామ్యబద్ధంగా తిరగబడి ప్రతిదాడులు చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన వరుస సంఘటనలు: నల్లగొండ జిల్లా: చింతలపల్లి మండలం పీకే మల్లంపల్లిలో గ్రామసభ సందర్భంగా దళిత మహిళ, వీవోఏ గనిపెల్లి మాధవిపై మాజీ సర్పంచ్ అనుచరులు, పెత్తందార్లు అత్యంత హేయంగా బూతులు తిడుతూ, కులం పేరుతో దూషించి దాడి చేశారు. ప్రజాసమూహంలో ఒక మహిళ అని కూడా చూడకుండా భౌతిక దాడికి దిగడం అమానుషం. లి జనగామ జిల్లా: స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలోని విశ్వనాథపురం గ్రామసభ తీర్మానం మేరకు మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తూ, అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకున్న దళిత మహిళా సర్పంచ్‌పై కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ దాడికి తెగబడ్డారు. లి యాదాద్రి భువనగిరి జిల్లా: హన్మాపూర్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే ఆపరేటర్‌గా వెళ్లిన ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన బండారి మనోజ్, బండారి జశ్వంత్‌లపై కుల దురహంకారంతో విచక్షణారహితంగా చేతులు, కాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.గత కొద్ది రోజులుగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో మహిళలు, యువకులపై వరుసగా జరుగుతున్న దాడులు దళిత సమాజంపై సాగుతున్న వ్యవస్థాగత వివక్షకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియా (ఫేస్‌బుక్, వాట్సాప్) వేదికగా అంబేద్కర్ భావజాలంపై, అంబేద్కరిస్టులపై అసత్య ప్రచారాలు, ట్రోలింగ్స్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ప్రధాన డిమాండ్లు: లి నల్లగొండ, జనగామ, భువనగిరి జిల్లాల్లో దళితులపై దాడికి పాల్పడిన నిందితులందరిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. లి బాధితులకు తగిన రక్షణ కల్పించి, న్యాయం చేయాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు విద్వేషాలకు స్వస్తి పలికి ఐక్యంగా ఉండాలని, ఈ వర్గాలు ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కులాల పేరిట దాడులకు దిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే దళిత సమాజం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య ,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తొందూరి ఎల్లయ్య ,రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట బిక్షపతి, అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్, పెట్టేం కుమారస్వామి, తాళ్ళపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహిస్తాం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

:అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో తెలంగాణ అండర్--20 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు ఈ పోటీలకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. పోటీలకు వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం తదితర అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. అశ్వారావుపేటలో ఇంత పెద్ద స్థాయిలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం నియోజకవర్గానికి గర్వకారణమన్నారు.అదేవిధంగా దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీన ఇదే వేదికపై బతుకమ్మ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. క్రీడా పోటీలు, బతుకమ్మ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కబడ్డీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కోరారు.

## బోధించు! సమీకరించు! పోరాడు! 119వ జ్ఞానమాల



కీసర సర్కిల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి అక్టోబర్ 4 కీసర సర్కిల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ అంబేద్కర్ మహనీయుల చౌరస్తాలో 119 వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బోధించు సమీకరించు పోరాడు నిన్ను నువ్వు విశ్వసించు ధర్మం మన



పక్షాన ఉన్నప్పుడు ఓటమన్నది కల మన పోరాటము భౌతికపరమైనదో సామాజికపరమైనదో కాదు పూర్తిగా ఆత్మ ఔన్నత్యం అయినది సంపద కోసము అధికారం కోసం మనం పోరాటం చేయడం లేదు స్వేచ్ఛ కోసం పోరాడుతున్నాం మానవ వ్యక్తిత్వ పునః సంస్కరణ కోసం పోరాడుతున్నాం ఈ పోరాటమే నా ఆనందానికి మూలం అంటారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే, ఆవారా ప్రసాద్ చేస్తున్న అన్విత వ్యాఖ్యలవాళ్లే దళితులపై జరుగుతున్న దాడులను ఎండగట్టడానికి బహుజనులంతా ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశలో, కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ అంబేద్కర్ కలలు కన్నా కులరహిత సమ సమాజ స్థాపనకై ప్రతి ఒక్కరూ మహారాష్ట్రలోని సౌందలా కుల రహిత గ్రామముగా తీర్చిదిద్దుటకు బహుజనులు అంత ఏకం కావాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జమాల్పూర్ నవీన్ గౌడ్ మాజీ కార్పొరేటర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . వీరితో జడల చంద్రశేఖర్ గడ్డం గిరి సంగం కృష్ణ గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అనాథ బాలుడికి అండగా బాడిశ నాగ రమేష్



మంగపేట, అక్టోబర్ 4 తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన బాలుడికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ అండగా నిలిచారు. మంగపేట మండలం కొత్తమల్లూరు గ్రామానికి చెందిన బట్ట సతీష్, ఆయన భార్య బట్ట నిర్మల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుమారుడు రిషి అనాథగా మిగిలాడు. విషయం తెలుసుకున్న బాడిశ నాగ రమేష్ రిషి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాలుడికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని, అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా రూ.5 వేల నగదు, 25 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో కొత్తమల్లూరు గ్రామ అధ్యక్షులు మునిగల సాంబుల్, మల్లూరు గ్రామ అధ్యక్షులు సోయం ఈశ్వర్, నిమ్మగూడెం గ్రామ అధ్యక్షులు కొమరం పుల్లారావు, అక్కినేపల్లి మల్లారం గ్రామ అధ్యక్షులు రూపభద్రయ్య, మండల నాయకులు కుదురుపాక చిట్టిబాబు, మండల సంతోష్, ఇందార రమేష్, బట్ట యుగేందర్, నరసింహులు, మహిళా కార్యకర్తలు సరిత, శివలక్ష్మి, ఈశ్వరమ్మ, సోషల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిక్షపతి మృతదేహానికి బడే నాగజ్యోతి నివాళి

తాడ్వాయి, అక్టోబర్ 4 తాడ్వాయి మండలం కల్వపల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షపతి మృతి



చెందగా, ఆయన పార్థివదేహానికి ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి-జగదీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. బిక్షపతి మృతి విషయం తెలుసుకున్న ఆమె ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఊరట్టం సర్పంచ్ కొమరం శైలజ, మాజీ సర్పంచులు సిద్ధబోయిన శివరాజ్, గొంది శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు పీర్ల నరేష్, చాలమయ్య, ఎం.డి. రఫీక్, బడే యాదగిరి, యాదవెల్లి మధు, కోట సురేష్, కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**వనపర్తి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**

**ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్ష**




గద్వాల వనపర్తి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి దీ=ూ పార్టీ నాయకులు వీణ అల్లి గట్టు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంజన్‌రెడ్డి ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి, ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. వనపర్తి అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

# అమలు లో ఉన్న రిజర్వేషన్ల ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు ప్రత్యేక చట్టం తేవాలిఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల ఉద్యమానికి ఓసీ జేఏసీ సంపూర్ణ మద్దతు

### జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు వెల్లడి



మానకొండూర్ అక్టోబర్ 4 ప్రతినిధి :సమాజం లోని అన్ని సామాజిక వర్గాల పేదలకు విద్యాఉద్యోగఉపాధి సంక్షేమ రంగాల్లో సామాజిక సమ న్యాయం జరుగుటకు కులమత ప్రాతిపదికన అమలవుతున్న ప్రస్తుత రిజర్వేషన్లు కాకుండా అన్ని సామాజిక వర్గాల పేదలకు ఆర్థిక స్థితి గతుల రిజర్వేషన్లు కల్పించాలని ఇందుకు కేంద్రం ప్రత్యేక చట్టం రూపొందించాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 2న ఢిల్లీ లోని రాజ్ ఘాట్ నుంచి సామాజిక ఉద్యమ కారుడు ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక ఆధారిత దేశ వ్యాప్త బస్సు యాత్ర ఉద్యమానికి మద్దతుగా యాత్రలో తెలుగు రాష్ట్రాల్లో ఓసీ ఐకాస ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర ఉమ్మడి జిల్లా ఐకాస ప్రతినిధుల సమావేశంలో పోలాడి రామారావు పాల్గొని మాట్లాడారు.సమాజం లోని అన్ని సామాజిక వర్గాల పేదలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమన్యాయం జరుగుటకు ప్రస్తుతం అమలవుతున్న కుల మత ప్రాధిక రిజర్వేషన్లు కాకుండా అన్ని సామాజిక వర్గాల్లో ఆర్థిక ప్రాతి పదికన రిజర్వేషన్లు అమలు చేయాలన్న దే తమ ఓసీ జేఏసీ ధ్యేయం అని ఇదే మా మూల సిద్ధాంతం అని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు.తమ ఓసీ జేఏసీ ఏ ఇతర సామాజిక వర్గీయులకు గాని ఏ మతానికి వ్యతిరేకం కాదని అన్ని సామాజిక వర్గాల్లోని పేదలందరికి విద్యా, ఉద్యోగఉపాధి సంక్షేమ రంగాల్లో సమన్యాయం జరగాలన్నదే తమ లక్ష్యం అని పోలాడి రామారావు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80సంవత్సరాలు గడుస్తున్నా పేదలు పేదలుగానే ఉంటున్నారనిధన వంతులు మరింత ధనవంతులు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారుదీనికి ప్రధాన కారణం ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్ల వ్యవస్థ లో క్రిమిలేయర్ విధానం అమలు లేకపోవడం వల్ల రిజర్వేషన్లు పొందిన కుటుంబాల వారే తిరిగి మరలా రిజర్వేషన్లు దక్కించుకుంటున్నారన్నా దీంతో అవకాశం ఉండి రిజర్వేషన్ల ఫలాలు నోచుకోక అట్టడుగు వర్గాల పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రామారావు అభిప్రాయ పడ్డారు.దీంతో సామాజిక సమతూకం దెబ్బతిని యువతరంలో అసంతృప్తి జ్వాలలు ఎగిసి పడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సమాజంలో అన్ని వర్గాల పేదలకు విద్యా, ఉద్యోగ ఉపాధి సంక్షేమ రంగాల్లో సామాజిక సమన్యాయం జరుగుటకు ప్రస్తుతం అమలవుతున్న కుల మత ప్రాతి పదిక రిజర్వేషన్లు కాకుండా ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లు కల్పిస్తే అన్ని సామాజిక వర్గాల పేదలకు సమ న్యాయం జరుగుతుందని పోలాడి రామారావు అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఆనాటి సామాజిక పరిస్థితులకనుగుణంగా వెనుకబడ్డ దళిత ఆదివాసుల కోసం పదేళ్ల కాలపరిమితి తో కేవలం విద్యా, ఉద్యోగ రంగాల్లో 22.5 శాతం శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు.ఓటు బ్యాంక్ స్వార్థరాజకీయాల కోసం 10ఏళ్లకు ముగించాల్సిన అట్టి రిజర్వేషన్లను మరింతగా 50 శాతానికి రిజర్వేషన్లు పెంచి మరిన్ని సామాజిక వర్గాలకు సైతం వర్తింప జేసీ విద్యా ఉద్యోగాల తో పాటు రాజకీయ రంగాల్లో కూడా అమలుపర్చుతున్నారన్నారుకొన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదని రిజర్వేషన్ల శాతాన్ని మరింతగా పెంచాలనే డిమాండ్లు ఊపందు కుంటున్నాయన్నారు. దీంతో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు పెంచాల్సిన దుస్థితి దాపురించిందాన్నారు. దీంతో ప్రతిభావంతులకు అవకాశాలు సన్నగిల్లి మిగతా దేశాలకు వలసలు పెరిగి దేశ మేధో సంపత్తికి విఘాతం ఏర్పడి అభివృద్ధిలో వెనుక బడి నష్టం జరుగుతుందని రామారావు ఆందోళన వ్యక్తం చేశారు అందుకే 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ఉండేందుకు అన్ని సామాజిక వర్గాల పేదలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ఫలాలు అందుటకుగాను కుల,మత ప్రాతిపదికన అమలవుతున్న ప్రస్తుత రిజర్వేషన్లు కాకుండా ఆర్థిక స్థితి గతుల ఆధారిత రిజర్వేషన్లు కల్పించి సమ న్యాయం జరపాలన్నారు.ఇందుకు ప్రత్యేక చట్టం తేవడానికి రాజ్యాంగ సవరణ జరుపుటకు పార్లమెంట్ లో చర్చించి కేంద్రం ప్రత్యేక చట్టబద్ధ కమిషన్ వేసి అన్ని వర్గాల ఆర్థిక స్థితి గతులను అధ్యయనం చేసి దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారుఈ సమావేశం లో రాష్ట్రఉమ్మడి జిల్లా నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికరివేద నర్సింహారెడ్డికొత్త కొండ రవీందర్ రావుఅండెం రమణా రెడ్డి జిల్లా అంజయ్య, వెన్నమనేని విక్రమ సింహా రావు తదితరలు ఉన్నారు.

## ఓవర్‌లోడ్‌తో పత్తి ఆటో బోల్తా అదుపుతప్పి రోడ్డుపై పడిన వాహనం.. ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం

**పత్తి బస్తాలను మరో ఆటోలోకి తరలింపు.. ఓవర్‌లోడ్‌పై చర్యలు తీసుకోవాలన్న స్థానికులు**



గట్టు : గట్టు మండలంలోని బల్గేర చెక్‌పోస్ట్ సమీపంలోని చిన్నబాయి వద్ద ఆదివారం పత్తి బస్తాలతో ఓవర్‌లోడ్‌గా వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. పత్తి బస్తాలను అధికంగా లోడ్ చేసి తరలిస్తున్న సమయంలో వాహనం అదుపుతప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఆటో బోల్తా పడినప్పటికీ అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదం కారణంగా పత్తి బస్తాలు రోడ్డుపై పడిపోవడంతో స్థానికులు సహకరించి సమీపంలోని మరో ఆటోను రప్పించి పత్తిని అందులోకి తరలించారు. ఓవర్‌లోడ్‌తో వాహనాలను నడపడం వల్ల అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మానకొండూర్ గ్రామ శాఖ ఎస్సీ సెల్ నూతన కమిటీ నియామకం



మానకొండూర్ అక్టోబర్ 4 ప్రతినిధి :టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూర్ శాసనసభ్యులు డా,కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకుమానకొండూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్ మరియు జిల్లా కార్యదర్శి ఎండి ఇర్ఫాన్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కొత్తకొండ శంకర్ యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు కోంద్ర సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీని నియమించారు గ్రామ శాఖఅధ్యక్షులుగా పోగులమహేందర్ఉపాధ్యక్షులుగామోదుంపల్లి రవి కాంపల్లి అశోక్ఉండింటి రవిప్రధాన కార్యదర్శిగాబొల్లం నరేందర్ కార్యవర్గ సభ్యులుగాబోడ అశోక్కొంద్ర రాజశేఖర్ఎనగందుల చంద్రయ్యకొంద్ర సునందుబొల్లం నిఖిల్మోదంపల్లి సాగర్ కళ్లెం రాకేష్ కో కిల సునీల్ కొంద్ర జగన్నిర్నాల మహేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తమ నియమాకానికి సహకరించిన కనకం అశోక్ ఎండిఇర్ఫాన్ కొత్తకొండ శంకర్ కొంద్ర సురేష్ తాళ్లపల్లి నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి

**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన బాసు హనుమంతు నాయుడు**



గద్వాల మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాసు హనుమంతు నాయుడిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచు సత్యాన్న, పటేల్ జనార్ధన్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, కురవ పల్లయ్య, శేఖర్ నాయుడు, రాముడు, ముజీబ్, రాము, మాలిక్, తిమ్మప్ప, సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసహజ మరణాలపై ఉద్యమం బొల్లం కృష్ణ నివాళి కార్యక్రమంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి.




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా/అక్టోబర్, 04()జవహర్ నగర్ : జవహర్ నగర్ డంపింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అనారోగ్యాలతో చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు తీవ్రస్థాయిలో ఉన్నాయని, ఇలాంటి మరణాలన్ని రాంకీ చెత్త డంపింగ్ వలన పరోక్షంగా జరుగుతున్న హత్యలేనని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీలోని జేఏసీ బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. ఇలాంటి అసహజ మరణాలపై సమిష్టిగా చర్చించి, త్వరలో వీటిపై ప్రజలను చైతన్య పరచడానికి స్పష్టమైన కార్యచరణ రూపొందించుకొని, ప్రజా ఉద్యమ నిర్మాణానికి పూనుకుంటామని జేఏసీ చైర్మెన్ షేక్ షావలి, కో కన్వీనర్స్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం,పిఓడబ్ల్యూ(విముక్తి).గడిపె సునీత, జర్నలిస్ట్ కొన్నెవేణు, శారదా, సిఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కార్యవర్గ సభ్యులు శ్రీదేవి, సిటి కమిటీ వసంత, అల్లూరి సావిత్రి తదితరులు పేర్కొన్నారు.కీసరసర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, గబ్బిలాలపేట, వైయస్సార్ నగర్ లో డంపింగ్ యార్డు ప్రభావం వలన సెప్టెంబర్-26 న అనారోగ్యంతో మరణించిన బొల్లం కృష్ణ నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం కృష్ణ లాంటి మరణాలు సంభవించకుండా యుద్ధ ప్రాతిపదికన డంపింగ్ యార్డు నుండి వెలువడే విషవాయులను వెంటనే నివారించాలని, ఈప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించి, మంచినీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బొల్లం కృష్ణ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.రి

## ఆదివాసీల హక్కుల కోసం పోరాటం

### భూమివిద్య వైద్యంఉపాధి హక్కుల సాధనకు అండగా ఉంటాం

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి**




మానకొండూర్ అక్టోబర్ 4 ప్రతినిధి: ఆదివాసీల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతామని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఆదివాసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదివాసీలకు భూమి హక్కులతోపాటు విద్య, వైద్యంఉపాధిసాగునీరు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పోడు భూముల రక్షణ కోసం ఆదివాసీలకు అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు సమష్టిగా పనిచేయాలని న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని జోజిరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలువివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సింగోటం లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు



చిన్నంబావి అక్టోబర్ 04:వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, టూరిస్ట్ పోలీస్ శిరీష వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. ఆదివారం రోజున తమ ఇంటి దైవం అయినా శ్రీశ్రీశ్రీ సింగోటం లక్ష్మి నరసింహ స్వామి వారిని



దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ,టూరిస్ట్ పోలీస్ శిరీష స్వాగతం పలికారు. అనంతరం రత్నగిరి గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.తమ ఇంటి దైవం అయినా లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు స్వామి వారి కృపతో ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

## ప్రజా నాయకుడు పొన్నాల మధుసూదన్ రెడ్డి

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవం





హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి మండలం ప్రతినిధి: బుగ్గ సుధీర్ కుమార్ । అక్టోబర్ 04 । (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్)భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా పొన్నాల మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్, ఊసగోయిల ప్రకాష్, ముల్కనూర్ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఆదరి రవీందర్ తదితర మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన పొన్నాల మధుసూదన్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

## ఎస్సీ కమిషన్‌లో మాదిగ అనుబంధ ఉప కులాల జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి

తెలంగాణ మాదిగ అనుబంధ ఉప కులాల జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మహంకాళి బిక్షపతి



మేడ్చల్ మల్కాజ్గిరి కీసర సర్కిల్ జవహర్ నగర్ అక్టోబర్ 4: ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకాల్లో రొటేషన్ పద్ధతిని అవలంబించి మాదిగ, ఉపకులాలకు చెందిన అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ మాదిగ అనుబంధ ఉపకులాల జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నియామకంలో రొటేషన్ పద్ధతిలో మాదిగ జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని చెప్పి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు ఆదివారం తెలంగాణ మాదిగ అనుబంధ ఉప కులాల జర్నలిస్టుల కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో త్వరలో చేపట్టనున్న నూతన నియామకాల్లో జర్నలిస్టు రంగానికి చెందిన అర్హులకు చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పటివరకు రాజకీయ కోణంలో జరిగిన ఎంపికలకు భిన్నంగా రొటేషన్ పద్ధతిని అమలు చేసి వివిధ సామాజిక వర్గాలకు, ముఖ్యంగా మాదిగ, ఉపకులాల జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కోర్టు భవన స్థలాశీ పరిశీలన భవిష్యత్తులోఇబ్బందులు కలగకుండా చర్యలు వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం అక్టోబర్ 04 మెట్‌పల్లి: పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న కోర్టు ప్రాంగణానికి ఆనుకుని నీటిపారుదల శాఖకు చెందిన సుమారు 38 గుంటల స్థలాన్ని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించేందుకు ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్థల వివరాలు, కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన భూమి తదితర అంశాలపై చర్చించారు. భవిష్యత్‌లో కోర్టు భవన విస్తరణకు కూడా అవకాశం ఉండేలా ప్రస్తుత కోర్టు ప్రాంగణానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రస్తుతం మంజూరైన నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయాన్ని ప్రత్యామ్నాయ అనువైన స్థలంలో నిర్మించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని నర్సింగరావు తెలిపారు."'

## కోర్టు భవన స్థలాశీ పరిశీలన భవిష్యత్తులోఇబ్బందులు కలగకుండా చర్యలు వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం అక్టోబర్ 04 .మెట్‌పల్లి: పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న కోర్టు ప్రాంగణానికి ఆనుకుని నీటిపారుదల శాఖకు చెందిన సుమారు 38 గుంటల స్థలాన్ని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించేందుకు ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్థల వివరాలు, కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన భూమి తదితర అంశాలపై చర్చించారు. భవిష్యత్‌లో కోర్టు భవన విస్తరణకు కూడా అవకాశం ఉండేలా ప్రస్తుత కోర్టు ప్రాంగణానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రస్తుతం మంజూరైన నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయాన్ని ప్రత్యామ్నాయ అనువైన స్థలంలో నిర్మించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని నర్సింగరావు తెలిపారు.

## తోటి ఫోటోగ్రాఫర్ కి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట అక్టోబర్ 5 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ఫోటోగ్రాఫర్ బచ్చలి శేఖరు



ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి యూనియన్ నుంచి అందరూ సహకరించి ఇచ్చినటువంటి నగదుతో అతనికి 10000 రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది దీనికిగాను సహకరించిన ఫోటోగ్రాఫర్ మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇందులో భాగంగా రాజపేట మండలాధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్యాల భరత్,ప్రధాన కార్యదర్శి బూడిద నరేష్, కోశాధికారి ఎలగందుల శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ చట్లపల్లి సిద్ధులు, మాజీ అధ్యక్షులు బిర్రు సురేష్, పెంటరాజు, ఎలగందుల రాజు, సాయిలోక, నాకు సహకరించి నగదు బహుమానం ఇచ్చినందుకు రాజపేట మండలం ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్స్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణే లక్ష్యం

### జిల్లాలో ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా ఏకకాలంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, 82 వాహనాలు సీజ్

కార్యకలాపాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఏకకాలంలో మూడు ప్రదేశాల్లో సుమారు 170 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని, అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సరైన ధ్రువపత్రాలు లేని 82 వాహనాలను పోలీస్ అధికారులు సీజ్ చేశారు. వీటిలో 75 ద్విచక్ర వాహనాలు, 7 ఆటోలు ఉన్నాయి. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం ఆయా ప్రాంతాల్లోని ప్రజలతో పోలీస్ అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి, వారితో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 'శిరోరక్ష-- ప్రాణరక్ష' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమైన హెల్మెట్ ధారణపై నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో సరైన పత్రాలు లేని 4 ఆటోలు, 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, గంజాయి సంబంధిత కేసుల్లోని ముద్దాయిలు, మాదకద్రవ్యాలు ఉపయోగిస్తున్నట్లు అనుమానం ఉన్న వ్యక్తుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బాపట్ల సబ్ డివిజన్, పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో బాపట్ల డీఎస్పీ సీహెచ్. చంద్రమౌళి ఆధ్వర్యంలో మార్టూరు స్టేషన్, సర్కిల్ సీఐలతో పాటు పర్చూరు, యద్దనపూడి ఎస్ఐలు, సబ్ డివిజన్ పరిధిలోని 35 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి ఇంటిని, అనుమానాస్పద ప్రాంతాలను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో సరైన ధ్రువపత్రాలు లేని 18 అనుమానిత ద్విచక్ర



బాపట్ల జిల్లా అక్టోబరు 04 జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా చీరాల సబ్ డివిజన్, చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉజిలీపేట పరిసర ప్రాంతాల్లో, బాపట్ల సబ్ డివిజన్, పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతలపాడు గ్రామ ఎస్సీ కాలనీలో, రేపల్లె సబ్ డివిజన్, అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, చట్టవ్యతిరేక ప్రజలకు అవగాహన కల్పించి, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. చీరాల సబ్ డివిజన్, చీరాల × టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉజిలీపేట పరిసర ప్రాంతాలను కవర్ చేస్తూ, చీరాల వన్ టౌన్ సీఐ సోమశేఖర్ సారథ్యంలో, టూ టౌన్ సీఐ శశి కుమార్, ఎస్ఐలతో పాటు 65 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వాహనాలను సీజ్ చేశారు. రేపల్లె సబ్ డివిజన్, అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో రేపల్లె టౌన్, రూరల్ సీఐలతో పాటు రేపల్లె రూరల్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 60 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో సరైన పత్రాలు లేని 28 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 25 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు ఉన్నాయి.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ - 20 లక్షల విలువైన బంగారం స్వాధీనం.



కదిరి, అక్టోబర్ 4, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్రాష్ట్ర దొంగను కదిరి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాతో పాటు అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో ఒంటరిగా ఉన్న వృద్ధులను నమ్మించి బంగారు ఉంగరాలు, జనసంచారంలో చైన్లు దోచుకుంటున్న ఈ ముఠా వివరాలను జిల్లా ఎస్.పి. యస్. సతీష్ కుమార్ ఐ.పి.యస్. వెల్లడించారు. కదిరి హిందూపూర్ రోడ్డు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద అక్టోబర్ 4వ తేదీ ఉదయం 04:30 గంటలకు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, సుజుకి బర్గ్‌మాన్ స్కూటర్‌పై వస్తున్న నిందితుడిని అనుమానాస్పదంగా గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో 5 పోలీస్ స్టేషన్ల పరిధిలో 10 కేసులు (107 గ్రాములు), అనంతపురం జిల్లాలో 2 పోలీస్ స్టేషన్ల పరిధిలో 2 కేసులు (25 గ్రాములు), అన్నమయ్య జిల్లాలో 1 పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు (8 గ్రాములు) చొప్పున మొత్తం 3 జిల్లాల్లోని 8 పోలీస్ స్టేషన్ల పరిధిలో 13 కేసులను పోలీసులు ఛేదించారు. నిందితుడి నుండి సుమారు 20లక్షల విలువ చేసే 140 గ్రాముల బంగారు ఆభరణాలు (4 చైన్లు, 11 ఉంగరాలు, 1 చెవి కమ్మ) మరియు ఒక సుజుకి బర్గ్‌మన్ స్కూటర్‌ను పెద్ద మనుషుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. కదిరి టౌన్ పి.ఎస్. క్రైమ్ నెంబర్ 234/2026.. 304(2) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. అరెస్టైన నిందితుడు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం టౌన్ శ్రీకాంతపురం నివాసి బి. భార్గవ (38 సంవత్సరాలు, తండ్రి: కృష్ణప్ప. కాగా, ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరు తాలూకా నగేరిగారి హోబ్లీ గుండ్లకొత్తూరు గ్రామంలో ఉంటున్నాడు. బళ్లారి కాంట్రాక్టు పనులు సరిపోక సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇతను ఈ నేరాలకు పాల్పడుతున్నాడు. రోడ్లు, బస్ స్టాపులు, గుడుల వద్ద ఒంటరిగా ఉండే వృద్ధులను టార్గెట్ చేయడం, మాయమాటలు చెప్పి నమ్మించడం, బలవంతంగా వేలి ఉంగరాలు లాక్కోవడం, తిరునాళ్ల సమయంలో జనసంచారంలో చైన్లు కాజేయడం, ముఖంపై ద్రవం చల్లి చెవి కమ్ములు దొంగిలించడం వంటి పద్ధతులను ఉపయోగిస్తున్నారు. హిందూపూర్ మార్కెట్లో కూలీ పని చేసే రాయదుర్గం టౌన్‌కు చెందిన నరసింహప్ప అనే వ్యక్తి నిందితునికి కాపలాగా ఉంటూ సహకరించేవాడు. రెండవ నిందితుడైన నరసింహప్పను పట్టుకొనుటకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన కదిరి డి.ఎస్.పి. శివ నారాయణ స్వామి, కదిరి టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. యస్. ధనుంజయ రెడ్డి మరియు కదిరి సబ్-డివిజన్ క్రైమ్ టీమ్ (హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుళ్లు రమణ, పెద్దప్ప, హుస్సేన్, సుదర్శన్, శంకర్ రెడ్డి) లను జిల్లా ఎస్.పి. ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు జారీ చేశారు. వృద్ధులు బయటకు వెళ్తున్నప్పుడు విలువైన బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలని, తెలియని వ్యక్తులు మాటలు కలిపితే నమ్మి ఆభరణాలు గానీ డబ్బులు గానీ చేతికి ఇవ్వకూడదని తెలిపారు. తిరుణాల జాతరలు, బస్ స్టాండ్లు వంటి రద్దీ ప్రదేశాలలో మెడలోని చైన్లు, బ్యాగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 కు గానీ, సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని ఎస్.పి.యస్. సతీష్ కుమార్ కోరారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఆస్తి నష్టం జరిగి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన గుమ్మడం శివ సాగర్ టీచర్



చిన్నంబావి అక్టోబర్ 04 ()న్యూస్ -:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల గూడెం గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించిన "లిటిల్ ప్లాంట్ స్పెషల్ చిల్డ్రన్ చైర్మన్ గుమ్మడం శివ సాగర్". వారి కుటుంబ సభ్యులు. అనుకోని ప్రమాదంతో సర్వస్వం కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు శివ సాగర్,ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గుమ్మడం బాలేశ్వరయ్య ఆర్ వెంకటస్వామి మేకల శివుడు వెంకటేశ్వరరావు గోవింద్ రోడ్డు వెంకటస్వామి తదితరులు పరామర్శించారు

## దుర్గామాత షెడ్డు నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత



యాదగిరిగుట్ట అక్టోబర్ 5 యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరాంనగర్ లో గణపయ్య, మరియు దుర్గామాతకు సంబంధించిన షెడ్డు నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ని కోరగా, నిర్మాణానికి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత గారు 1లక్ష రూపాయలను అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ వారి కమిటీ సభ్యులకు అందజేశారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త
సోమవారం - 05 - అక్టోబర్ - 2026

# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?



మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినపుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్‌ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్‌ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్‌ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.



### అల్లం..

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్‌ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బొన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

### ఉల్లిపాయలు..

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

### వెల్లుల్లి, తేనె, పసుపు..

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!




నేడు కృత్రిమ మేధ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేధ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేధపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

**మరింత విస్తరణ దిశగా**

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేధ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

**తాజా నివేదిక అంచనాలు**

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్–2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%–%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం–చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

**నిపుణుల కొరత**

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు.. ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.



**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## ఆన్‌లైన్‌లో తిరుమల శ్రీవారి సేవలు బుక్ చేస్తున్నారా?..

# మోసగాళ్లతో జాగ్రత్త!: టీటీడీ హెచ్చరిక

నకిలీ వెబ్‌సైట్లు, వాట్సాప్ సందేశాలపై భక్తులకు టీటీడీ అలర్ట్

శ్రీవారి దర్శనం, వసతి పేరుతో ఆన్‌లైన్‌లో డబ్బులు వసూలు చేస్తున్న మోసగాళ్లు

గత రెండేళ్లలో 259 నకిలీ వెబ్‌సైట్ల గుర్తింపు, నిర్వాహకులపై కేసులు నమోదు

బుకింగ్‌ల కోసం అధికారిక వెబ్‌సైట్, యాప్ మాత్రమే వాడాలని విజ్ఞప్తి

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టీకరణ



తిరుపతి: కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి గదుల బుకింగ్‌ల పేరుతో ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాల పట్ల భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుక్రవారం ఒక ప్రకటనలో గట్టిగా హెచ్చరించింది. టీటీడీ పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియా పేజీలను సృష్టించి కొందరు మోసగాళ్లు భక్తుల భక్తిని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా దోచుకుంటున్నారని, ఇటువంటి మోసాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేసింది.

మోసాల స్వరూపం ఇదీ..

కొందరు కేటుగాళ్లు టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన విధంగా నకిలీ వెబ్‌సైట్లను రూపొందిస్తున్నారు. టీటీడీ లోగో, శ్రీవారి చిత్రాలను వాడుతూ భక్తులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. సులభంగా శ్రీవారి దర్శనం, కల్యాణోత్సవం వంటి ఆర్జిత సేవలు, తిరుమలలో వసతి గదులు ఇప్పిస్తామని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా పేజీల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారాన్ని నమ్మిన అమాయక భక్తులు, వారిని సంప్రదించినప్పుడు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు. డబ్బులు చెల్లించిన తర్వాత, వారు నకిలీ బుకింగ్ పత్రాలను పంపడం లేదా పూర్తిగా అదృశ్యం కావడం వంటివి చేస్తున్నారు. తీరా తిరుమల వచ్చిన తర్వాత తాము మోసపోయామని గ్రహించిన భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తరహా ఫిర్యాదులు టీటీడీ విజిలెన్స్ విభాగానికి ఇటీవలి కాలంలో అధికంగా అందుతున్నాయి.

ఉక్కుపాదం మోపుతున్న టీటీడీ

ఈ సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు టీటీడీ పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. టీటీడీ ఐటీ విభాగం, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం, సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. టీటీడీ పేరు, లోగో, ట్రేడ్‌మార్క్‌లను దుర్వినియోగం చేస్తున్న నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలను నిరంతరం పర్యవేక్షిస్తోంది. గత రెండేళ్లలో ఇటువంటి 259 నకిలీ వెబ్‌సైట్లను గుర్తించి, వాటిని బ్లాక్ చేయించినట్లు టీటీడీ తెలిపింది. అంతేకాకుండా, ఈ వెబ్‌సైట్ల నిర్వాహకులపై సైబర్ చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో కూడా టీటీడీ మేధో సంపత్తి హక్కులను ఉల్లంఘించే వ్యక్తులు, సంస్థలపై కాపీరైట్, ట్రేడ్‌మార్క్ చట్టాల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

భక్తులు పాటించాల్సిన జాగ్రత్తలు

ఆన్‌లైన్ మోసగాళ్ల వలలో చిక్కకుండా ఉండేందుకు భక్తులు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని టీటీడీ సూచించింది. శ్రీవారి దర్శనం, సేవలు, వసతి గదుల బుకింగ్‌ల కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారిక మొబైల్ యాప్‌ను మాత్రమే ఉపయోగించాలి. వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనధికారిక బుకింగ్ లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు. వాటిని క్లిక్ చేయవద్దు. పరిచయం లేని వ్యక్తులు ఫోన్ చేసి దర్శనం లేదా సేవలు ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దు. వారికి ఎలాంటి డబ్బులు పంపవద్దు. ఏదైనా వెబ్‌సైట్ లేదా సోషల్ మీడియా ఖాతా టీటీడీ పేరుతో ఉన్నప్పటికీ, అది అధికారికమైనదో కాదో నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలి. అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా సందేశాలు కనిపిస్తే వెంటనే టీటీడీ కాల్ సెంటర్ లేదా సమీపంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఆనందంగా దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే టీటీడీ ఉద్దేశమని, ఆన్‌లైన్ మోసగాళ్ల కారణంగా భక్తులు ఇబ్బందులు పడకూడదని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులందరూ అప్రమత్తంగా ఉండి, దేవస్థానానికి సహకరించాలని కోరారు.

## రిటైరయ్యాక రోహిత్‌ను వదలొద్దు..

# కోచ్‌గా కోహ్లి సిద్ధంగా లేడు: అశ్విన్



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ భవిష్యత్ పాత్రలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. వీరిద్దరి కోచింగ్ భవిష్యత్‌పై తన అంచనాలను పంచుకున్నాడు. రోహిత్ శర్మ కోచ్‌గా మారే అవకాశాలున్నాయని, అయితే విరాట్ కోహ్లి మాత్రం అందుకు సిద్ధంగా ఉండకపోవచ్చని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా రోహిత్ రిటైర్ కాగానే అతడి సేవలను వినియోగించుకోవాలని ముంబై ఇండియన్స్‌కు కీలక సూచన చేశాడు. రోహిత్ శర్మ వ్యూహాత్మక నైపుణ్యాలను ప్రశంసిస్తూ.. "రేపు రోహిత్ ఆడనని నిర్ణయించుకుంటే, ముంబై ఇండియన్స్ అతడిని తక్షణమే తీసుకోవాలి. ఐదుసార్లు ఐపీఎల్ టైటిళ్లు గెలిపించి, భారత్‌కు ప్రపంచకప్ అందించిన కెప్టెన్ సేవలను వదులుకోకూడదు. అలాంటి వ్యక్తులు సులభంగా దొరకరు. ఒకవేళ హెడ్ కోచ్ పాత్ర శ్రమతో కూడుకున్నదని అతను భావిస్తే, ఒకటి రెండేళ్ల విరామం తర్వాత ఏదో ఒక పాత్రలో తిరిగి వస్తాడు. రాహుల్ ద్రవిడ్ కూడా విరామం తీసుకుని వచ్చాడు. ముంబై ఇండియన్స్ యాజమాన్యం తీరు చూస్తే, రోహిత్ శర్మ లాంటి ఆలోచనాపరుడిని వారు వదులుకుంటారని నేను అనుకోవడం లేదు" అని అశ్విన్ వివరించాడు. మరోవైపు విరాట్ కోహ్లి గురించి మాట్లాడుతూ.. "నా అభిప్రాయం ప్రకారం, విరాట్ వెంటనే కోచింగ్ బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉండడు. ఇద్దరూ కెరీర్‌లో చాలా కష్టపడ్డారు. విరాట్ తన సుదీర్ఘ, తీవ్రమైన కెరీర్ తర్వాత కచ్చితంగా విరామం తీసుకోవాలనుకుంటాడు" అని అశ్విన్ అంచనా వేశాడు. 39 ఏళ్ల రోహిత్ శర్మ ఇప్పటికే టెస్టులు, టీ20ల నుంచి రిటైర్ అయిన నేపథ్యంలో అతని పోస్ట్-రిటైర్మెంట్ కెరీర్‌పై ఈ చర్చ ప్రాధాన్యత సంతరించుకుంది. భవిష్యత్తులో క్రికెట్ స్వరూపం మారనుందని, ఫ్రాంచైజీ క్రికెట్ ఆధిపత్యం చెలాయిస్తుందని అశ్విన్ జోస్యం చెప్పాడు. ఈ క్రమంలో హెడ్ కోచ్‌తో పాటు మెంటార్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్, హై-పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ వంటి ప్రత్యేకమైన పదవులు ప్రాచుర్యం పొందుతాయని, ఇది రిటైరైన స్టార్ ఆటగాళ్లకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నాడు.

## అంతరిక్షంలో భారత్ దూకుడు..

# ఐదు రెట్లు పెరగనున్న వాటా!

ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో భారత్ వాటా 10 శాతానికి చేరే అవకాశం



ఢిల్లీ: అంతరిక్ష రంగంలో భారత్ దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ అంతరిక్ష మార్కెట్‌లో భారత్ వాటా రెండు శాతం కంటే తక్కువగా ఉంది. వచ్చే ఐదేళ్ల నుంచి ఏడేళ్లలో ఇది ఏకంగా 10 శాతానికి చేరొచ్చని అమెరికా వాణిజ్య శాఖ అంచనా వేసింది. అంటే ప్రస్తుత వాటాతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరగనుంది. అమెరికా వాణిజ్య శాఖకు చెందిన 'ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్' విడుదల చేసిన ఆగస్టు 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్‌పోర్టర్ అలర్ట్'లో ఈ వివరాలను వెల్లడించింది. భారత్ అంతరిక్ష రంగాన్ని 'మార్కెట్ ఆఫ్ ద మంత్'గా గుర్తించింది. దేశంలో ప్రైవేటు అంతరిక్ష రంగం వేగంగా విస్తరిస్తోందని పేర్కొంది. ప్రైవేటు రంగానికి మరిన్ని అవకాశాలు కల్పించేలా భారత్ తీసుకుంటున్న విధానపరమైన చర్యలు ఈ వృద్ధికి దోహదపడతాయని అమెరికా వాణిజ్య శాఖ తెలిపింది. ఉపగ్రహ వ్యవస్థలు, ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు, కనెక్టివిటీ, తయారీ, ఇతర సాంకేతిక రంగాల్లో అమెరికా సంస్థలకు భారత్‌లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అంతరిక్ష రంగంలో భారత్-అమెరికా సహకారం కూడా వేగంగా పెరుగుతోంది. 1963లో భారత్ తొలి రాకెట్ ప్రయోగించినప్పటి నుంచే ఈ బంధం కొనసాగుతోంది. ప్రస్తుతం శాస్త్రీయ మార్పిడి, సంయుక్త ప్రాజెక్టులు, సాంకేతిక సహకారం వరకు విస్తరించింది. నాసా, అమెరికా సంస్థలు ఇస్రోకు సాంకేతికత, పరికరాల పరంగా సహకరిస్తున్నాయి. భారత్‌కు చెందిన అంతరిక్ష స్టార్టప్‌లు కూడా అమెరికాలో తమ కార్యకలాపాలు, తయారీ సామర్థ్యాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నాయని నివేదిక తెలిపింది. మార్కెట్ ప్రవేశం, ప్రభుత్వ కొనుగోళ్లు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఎగుమతి నియంత్రణలపై ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు బెంగళూరులో జరగనున్న స్పేస్ ఎక్స్‌పోలో అమెరికా సంస్థలు పాల్గొనాలని ఆ దేశ వాణిజ్య శాఖ సూచించింది. ఈ కార్యక్రమం ద్వారా అంతరిక్ష రంగంలో భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలు మరింత బలపడే అవకాశం ఉంది.

# ఇది స్వయంకృతం!



జర్మనీ పాలకపక్షం క్రిస్టియన్ డెమాక్రటిక్ యూనియన్(సీడీయూ) అధినేత, చాన్సలర్ ఫ్రెడెరిక్ మెర్జ్‌కు ఇది దుర్వార్త. ఆయనకే కాదు... దశాబ్దాలుగా జర్మనీని ఏలిన మధ్యేవాద, వామపక్షాలకు సైతం మింగుడుపడని విషయం. ఆ మాటకొస్తే యూరప్ ఖండమంతా 'కింకర్తవ్యమ'ంటూ కలవరపడుతోంది. ఉన్నట్టుండి సంభవించిన ఈ 'రాజకీయ భూకంపాన్ని' జీర్ణించుకోలేకపోతోంది. తూర్పు జర్మనీ ప్రాంతంలోని సాక్సొనీ--అన్‌హల్ట్ రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తీవ్ర మితవాద పక్షం ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఏఎఫ్‌డీ) సాధించిన విజయమే వీరందరికీ నిద్రలేని రాత్రులు మిగిల్చింది. జర్మనీలోని 16 రాష్ట్రాల్లో సాక్సొనీ--అన్‌హల్ట్ ఒకటి. దాదాపు 21 లక్షల 36 వేల జనాభాగల ఈ రాష్ట్రంలో ఏఎఫ్‌డీ ఇతరచోట్లకన్నా బలంగా ఉందని అందరూ భావించినా... 83 స్థానాలున్న పార్లమెంటులో 39 స్థానాలు, 43.8 శాతం ఓట్లు సాధించి మెజారిటీ పక్షంగా అవతరిస్తుందని ఊహించలేదు. అక్కడి ప్రస్తుత పాలకపక్షం మధ్యేవాద మితవాద సీడీయూ రెండో స్థానంలోకి పోవటమే కాదు, దాని ఓట్ల శాతం 17.2కి పడిపోయింది. మిగిలిన తొమ్మిది పార్టీల తీరెలావుందో చెప్పనవసరం లేదు. రెండో ప్రపంచ యుద్ధానంతరం జర్మనీలో తీవ్ర మితవాద పక్షాలు నామమాత్రంగా ఒకటి రెండు సీట్లు గెల్చు కోవటం తప్ప ఎప్పుడూ అధికారం అంచులవరకూ రాలేదు. ఇప్పుడైనా కనీస మెజారిటీకి మూడు తక్కువొచ్చిన ఏఎఫ్‌డీని అధికారంలోకి రానిస్తారా అనే సంశయం అందరిలో ఉంది. చేతులు కలిపేందుకు వేరే పార్టీలు ముందుకు రాకున్నా, కొందరు ఎంపీలు ఫిరాయించే అవకాశం కనబడుతోంది. అన్ని పక్షాలూ అంటరాని పార్టీగా పరిగణించిన ఏఎఫ్‌డీ కొన్నేళ్లుగా జర్మనీలో తన ఉనికి చాటుకుంటోంది. కానీ సాక్సొనీ-- అన్‌హల్ట్‌లో అది వేగంగా ఎదగటాన్ని అందరూ గుర్తించారు. వలసలను వ్యతిరేకించటం మొదలుకొని అనేక అంశాల్లో దూకుడుగా పోతున్న ఆ పార్టీని జర్మనీ నిఘా విభాగం 'తీవ్ర మితవాద పక్షం'గా నిర్ధారించింది. పది రోజుల్లో మెక్లిన్‌బర్గ్ పొమెరేనియా రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఎలాంటి ఫలితాన్నిస్తాయో... మరో మూడేళ్లలో జరిగే జాతీయ ఎన్నికల నాటికి ఏమవుతుందోనని వేరే పార్టీలు వణుకుతున్నాయి. ఏఎఫ్‌డీ విజయానికి ఇతర పార్టీలు తమను తామే నిందించుకోవాలి. దశాబ్దాలుగా దేశాన్నేలినా జనం మౌలిక సమస్యల్ని పరిష్కరించటంలో, దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దటంలో అవన్నీ విఫలమయ్యాయి. వెల్లువలా వచ్చిపడే వలసలను నివారించలేకపోయాయి. గతంలో జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్ (జీడీఆర్)గా వామపక్షాల పాలనలో ఉన్న తూర్పు ప్రాంతం... పశ్చిమ ప్రాంతంతో పోలిస్తే అన్నివిధాలా వెనకబడి వుంది. అందువల్ల అక్కడి సమస్యలు మరిన్ని రెట్లు అధికం. రష్యా--ఉక్రెయిన్ యుద్ధం తెచ్చిన అనిశ్చితి వీటికి అదనం. రష్యాతో అనవసర వివాదం తెచ్చుకోకూడదన్నది ఏఎఫ్‌డీ అభిప్రాయం. ఈసారి ముమ్మరంగా పోలింగ్ జరగటం, ఏఎఫ్‌డీ విజయం దీని పర్యవసానమే. మిగిలిన పార్టీలతో పోలిస్తే ఏఎఫ్‌డీ సామాజిక మాధ్యమాల్లో చురుకు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడును అన్నివిధాలా పుణికిపుచ్చుకుంది. సీడీయూనూ, ఇతర పక్షాలనూ విమర్శలతో చీల్చిచెండాడుతుంటే అటు నోట మాటలేదు. ఇన్నాళ్లూ అమెరికా అడుగుజాడల్లో నడిచి, ఉగ్రవాదంపై యుద్ధం పేరిట అది సాగించిన వృథా యుద్ధాల్లో పాలుపంచుకుని ఇతర యూరప్ దేశాలతోపాటు జర్మనీ కూడా ఆర్థికంగా కుంగిపోయింది. ఆ యుద్ధాలు తెచ్చిన సంక్షోభంతోనే పలు ముస్లిం దేశాలనుంచి వలసలు అధికమయ్యాయి. అమెరికా సలహాతో యూరప్ దేశాలు ఉక్రెయిన్‌ను ఎగదోయకుంటే రష్యాతో లడాయి ఉండేది కాదు. సాక్సొనీ--అన్‌హల్ట్ ఫలితం గమనిస్తే మెజారిటీ ప్రజలు ఆ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారనీ, అధికార సీడీయూ విధానాలపై అసంతృప్తి చెందారనీ అర్థమవుతుంది. అయితే వేరే దేశాల్లోని తీవ్ర మితవాద పక్షాల్లాగే ఏఎఫ్‌డీ కూడా పర్యావరణ విధ్వంసాన్ని అబద్ధమంటుంది. ఎల్‌జీబీటీక్యూ హక్కులకు ఆ పార్టీ పూర్తి వ్యతిరేకం. వలసలు సరేసరి. జర్మన్లకు మాత్రమే దేశం సొంతమనీ, అన్యులను రానీయొద్దనీ దాని నినాదం. నాజీ పాలనలో విద్వేషాన్నీ, మారణహోమాల్నీ చూసిన జర్మనీలో తిరిగి ఆ మాదిరి పార్టీ అందలం ఎక్కే స్థితి ఏర్పడటానికి కారణమేమిటో ఆ దేశంతో పాటు ఫ్రాన్స్, స్పెయిన్ వగైరా యూరప్ దేశాలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

## సైన్యం కన్నా రైల్వేలపైనే కన్ను..

# ఐఎస్ఐ వ్యూహం మార్చిందా?

భారత రైల్వే నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ భారీ కుట్ర

దాడులే కాకుండా, తప్పుడు సమాచారంతో భయాందోళనలు సృష్టించే పన్నాగం

సైనిక స్థావరాల కంటే ఎక్కువగా రైల్వేలపై సమాచారం సేకరణ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో దాడులకు ఆస్కారం

రూ.3,000 వంటి స్వల్ప మొత్తానికే ఏజెంట్ల నియామకం

భారత రైల్వే స్టేషన్లలో నిఘా



దేశానికి జీవనాడి అయిన భారతీయ రైల్వే వ్యవస్థపై పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఐఎస్ఐ) భారీ కుట్రకు తెరలేపినట్లు భారత నిఘా వర్గాలు సంచలన విషయాలు వెల్లడించాయి. రైల్వేలు ఇటీవల కాలంలో ఉగ్రవాదుల ప్రధాన లక్ష్యంగా మారాయని, దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టించేందుకు ఐఎస్ఐ ఒక పక్కా వ్యూహంతో ముందుకెళుతోందని ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) తన నివేదికలో హెచ్చరించింది. స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఈ హెచ్చరికలు తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐబీ అధికారుల ప్రకారం.. ఐఎస్ఐ తన గూఢచర్య కార్యకలాపాలను ప్రధానంగా భారత సైన్యం, రైల్వేలపైనే కేంద్రీకరించింది. అయితే, ఇటీవలి కాలంలో ఈ వ్యూహంలో స్పష్టమైన మార్పు కనబడుతోంది. సైనిక స్థావరాలపై సమాచారం సేకరణ దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా ఉండగా, రైల్వేలపై మాత్రం తక్షణ దాడులు చేయాలనే ఉద్దేశంతో సమాచారాన్ని సేకరిస్తున్నారు. దేశ రవాణా వ్యవస్థకు రైల్వేలు వెన్నెముక అని, వాటిని దెబ్బతీస్తే ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టించవచ్చని ఐఎస్ఐ భావిస్తోంది. ఈ కుట్రలో భాగంగా ఐఎస్ఐ రెండు రకాల వ్యూహాలను అమలు చేస్తోంది. ఒకటి, రైల్వే స్టేషన్లు, ట్రాక్‌లపై నేరుగా దాడులు చేయడం. రెండోది, ప్రజలను మానసికంగా దెబ్బతీసేందుకు 'మైండ్ గేమ్స్' ఆడటం. ఇందుకోసం ప్రత్యేకంగా కొందరిని నియమించుకుని, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో బాంబు బెదిరింపుల వంటి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయిస్తున్నారు. ఇలాంటి పుకార్లతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి, ఎలాంటి దాడి లేకుండానే భారీ ప్రాణనష్టం కలిగించవచ్చని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ కుట్ర కోసం గత ఏడాది కాలంగా ఐఎస్ఐ నిఘాను పది రెట్లు పెంచింది. కేవలం రూ.3,000 వంటి స్వల్ప మొత్తానికే కొందరు యువకులను ఏజెంట్లుగా నియమించుకుని, వారి ద్వారా రైల్వే స్టేషన్లలోని కీలక ప్రదేశాలను ఫొటోలు తీయించడం, భద్రతా ఏర్పాట్లను అంచనా వేయించడం వంటివి చేస్తోంది. మరింత పక్కాగా సమాచారం కోసం కొన్ని రైల్వే స్టేషన్లలో సోలార్ పవర్ ఆధారిత సీసీటీవీ కెమెరాలను కూడా రహస్యంగా ఏర్పాటు చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఒక్కో కెమెరా అమర్చినందుకు రూ.5,000 నుంచి రూ.10,000 వరకు చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడులకు ఇస్లామిస్ట్ గ్రూపులతో పాటు పంజాబ్, హర్యానాల్లో రైల్వేలను లక్ష్యం చేసుకునేందుకు 'బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్' (బీకేఐ) వంటి సంస్థలను కూడా ఐఎస్ఐ వాడుకుంటోందని తెలిసింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలో భద్రతా బలగాలు ఢిల్లీపై ఎక్కువగా దృష్టి సారిస్తాయని, ఇదే అదనుగా రైల్వే వ్యవస్థపై దాడికి ఉగ్రమూకలు ప్రయత్నించవచ్చని ఐబీ హెచ్చరించింది. దీంతో ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్లలో హై అలర్ట్ ప్రకటించి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# ఆహార నిర్వేదం



ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారం అత్యంత ముఖ్యం. జీవులు ప్రాణాలు నిలుపుకోవ డానికి ఆహారం అవసరం. సరైన ఆహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఆహారం మితిమీరినప్పుడు, ఆహారంలో శుచి శుభ్రతలు లోపించినప్పుడు ఆరోగ్యం వికటించి నానా వ్యాధులూ కలుగుతాయి. 'ఆహార సంభవో వస్తుః రోగాస్చాహార సంభవాః' అని మన తొలి ఆయుర్వేద గ్రంథం 'చరక సంహిత' చెబుతోంది. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూలమనే అవగాహన మనవాళ్లకు చరకుడి కాలం నుంచే ఉండేది. దాదాపు అదే కాలంలో పాశ్చాత్య ప్రపంచంలోనూ ఆహారంపై ఈ అవగాహ ఉండేది. 'మనం బతకడం కోసం తినాలి, తినడం కోసం బతకడం కాదు' అని రోమన్ తత్త్వవేత్త సిసిరో చెప్పాడు. ఆరోగ్య స్పృహతో ఆహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా, జిహ్వాచాపల్యం మనిషికి గల నానా బలహీనతల్లో మొదటి వరుసలో ఉంటుంది. జిహ్వాచపలురను తిండిపోతులుగా జనాలు ఆడిపోసుకుంటారు గాని, వారు మాత్రం తమను తాము భోజనప్రియులుగా ప్రకటించుకుంటూ ఉంటారు. సుష్టుగా షడ్రసోపేతమైన భోజనాన్ని ఆరగించడాన్ని భోజనప్రియులు 'ఉదరపూజ'గా అభివర్ణి స్తారు. 'పొట్టతో వాదించడం చాలా కష్టం. దానికి చెవులు ఉండవు' అని గ్రీకు తత్త్వవేత్త ప్లూటార్క్ భోజనప్రియత్వాన్ని గురించే చమత్కరించాడు. నాగరికతలకు మునుపు మనుషులు కూడా మిగిలిన జంతుజాలం మాదిరిగానే దొరికినదేదో తింటూ బతికేవారు. ప్రపంచవ్యాప్తంగా నాగరికతలతో పాటు పాకకళ అభివృద్ధి చెందింది. పాకకళతో పాటు రుచులు మరిగిన నోటికి జిహ్వాచాపల్యం, భోజన ప్రియత్వం పెరుగుతూ వచ్చాయి. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూల మనే సంగతి మనుషులకు అనుభవపూర్వంగా తెలిసివచ్చింది. ఆహార మహిమ బోధ పడిన తర్వాత ఆయుర్వేదం సహా రకరకాల ప్రాచీన వైద్యవిధానాలు అభివృద్ధి చెందాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికీ ఒక ఆహార సంస్కృతి ఉంటుంది. ఆహార సంస్కృతి ఆ ప్రాంత అస్తిత్వంలో అవిభాజ్య భాగంగా ఉంటుంది. అందుకే ప్రపంచంలోని ఏ భాషకు చెందిన సాహిత్యంలోనైనా ఆహార వర్ణన కనిపిస్తుంది. తెలుగు సాహిత్యానికి సంబంధించి మన ఆహార వైవిధ్యాన్ని గ్రంథస్థం చేసిన పూర్వకవులలో శ్రీనాథుడు అగ్రగణ్యుడు. 'శృంగార నైషధం'లో శ్రీనాథుడు ఎన్నో వంటకాలను వర్ణించాడు. వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రాసిన చాటువుల్లోనూ శ్రీనాథుడు ఆ ప్రాంతాల్లోని ఆహార వైవిధ్యాన్ని వర్ణించాడు. జిహ్వకు హితవైన వాటిని పొగిడాడు, నోటికి వెగటైన వాటిని వెటకరించాడు. తెలుగు కవులలో అన్నమాచార్యుడు, శ్రీకృష్ణదేవరాయలు, అల్లసాని పెద్దన వంటివారు కూడా తమ కవిత్వంలో ఆహార వైవిధ్యాన్ని, వైభవాన్ని కళ్లకు కట్టారు. భారతీయుల తొలి పాకశాస్త్ర గ్రంథం 'పాకదర్పణం'. దీని అసలు గ్రంథకర్త ఎవరో తెలీదు గాని, కర్తృత్వాన్ని పురాణ పురుషుడైన నల మహారాజుకు ఆపాదించారు. 'భుజ్యతే యేన యత్నేన/ తస్యారోగ్యం భవేద్ధ్రువమ్/ వాతజం పిత్తజం రోగం/ శ్లేష్మజం హన్తి సర్వదా' అని- - అంటే, ఇందులో వివరించిన ఆహార పదార్థాలను భుజించేవారికి వాత పిత్త కఫ జనిత రోగాలన్నీ నశిస్తాయని 'పాకదర్పణం' ఆత్మవిశ్వాసంతో చెబుతోంది. 'పాకదర్పణం' కేవలం వంటల పుస్తకం మాత్రమే కాదు, ఇది ఆరోగ్యశాస్త్ర గ్రంథం కూడా! ఆహార పదార్థాల్లోని షడ్రుచుల గురించి; భక్ష్య భోజ్య లేహ్య చోష్య పేయాది పంచభక్ష్యాల గురించి; అష్టవిధ ఆహార దోషాల గురించి; వంటచేసే పాచకునికి ఉండ వలసిన లక్షణాల గురించి; రుతువులకు అనుగుణంగా తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి విపులంగా వర్ణించిన గ్రంథమిది. ఆనాటి జనాలు ఆరోగ్యసూత్రాలను పాటిస్తూనే ఆహారాన్ని ఆస్వాదించేవారు. ఆహారకల్తీ బెడద ఉండేది కాదు. ఈనాటి జనాల్లో ఆరోగ్య స్పృహ పెరిగినా, బయట దొరికే ఆహార పదార్థాల్లో ఏవి కల్తీవో, ఏవి మంచివో గుర్తించలేని పరిస్థితి ఉంది. ప్యాకెట్లలో దొరికే ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి చేటు కలిగించే చక్కెర, ఉప్పు, కొవ్వులు వంటి పదార్థాలు ఏమేరకు వాడుతున్నారో తెలియజెప్పే హెచ్చరిక లేబుల్స్‌ను తప్పనిసరిగా ముద్రించాలని భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆహార తయారీ సంస్థలను ఆదేశించాల్సిన దుఃస్థితి దాపురించింది.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త


# జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మండలి

కృష్ణారావు ప్రపంచస్థాయి కథల పోటీలు విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం



అవనిగడ్డ అక్టోబర్ 4 శ్రీ వార్త ఉషా తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో ఉషా తెలుగు భాషా పరిరక్షణ సదస్సు, కీ.శే.మండలి వెంకట కృష్ణారావు ప్రపంచ స్థాయి కథల పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీ డాక్టర్ వై.వి.ఎస్. మూర్తి క్యాంపసులో ఈ కార్యక్రమం జరిగింది. ఉషా దినపత్రిక అధినేత, రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డీ.విల్సన్ (శరత్ చంద్ర) నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పీ.విష్ణుకుమార్ రాజు, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందచేశారు.

**విజేతలు:**

కీ.శే.మండలి వెంకట కృష్ణారావు ప్రపంచ కథల పోటీలో జి.ఉమా మహేశ్వరరావు ఆక్సిటోసిన్ కథకు ప్రధమ స్థానం, ఊసర క్షేత్రం కథ రచయిత వెంకటమణి ద్వితీయ స్థానం సాధించారు. విజయ సుందర స్వధర్మ వేదిక ట్రస్ట్ చైర్మన్ భరత్, సుధారమణ, ప్రముఖ రచయిత తాతారావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న చిట్టా ప్రసాద్

## వృద్ధులకు వికలాంగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



అవనిగడ్డ అక్టోబర్ 4 శ్రీ వార్త శిరిడి సాయిబాబా అన్న ప్రసాదాల ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు సాధువులకు 60 మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆదివారం డాక్టర్ సాంబయ్య ఆధ్వర్యంలో షిరిడి సాయి అన్నదాన నిర్వాహకుడు చిట్టా ప్రసాద్ చేతుల మీదుగా భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు,

# రాయపూడి ని పరామర్శిస్తున్న కడవకొల్లు

త్వరగా కోలుకోవాలని



అవనిగడ్డ అక్టోబర్ 4 శ్రీ వార్త ఇటీవల జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు విజయవాడలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో ఆదివారం పలు రాజకీయ పార్టీ నాయకులు బంధుమిత్రులు రాయపూడి వేణుగోపాలరావును పరామర్శించి ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని త్వరగా ఆరోగ్యంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. మాజీ ఏఎంసి చైర్మన్ కడవల నరసింహారావు. లక్ష్మణరావు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు నేరుసు కృష్ణ ఆంజనేయులు లతోపాటు పలువురు రాయపూడిని పరామర్శించిన వారిలో ఉన్నారు,

## వేటకు వెళ్లి గల్లంతైన మచిలీపట్నం మత్స్యకారుడు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్: మచిలీపట్నానికి చెందిన మత్స్యకారుడు గోపిరాజు వేటకు వెళ్లి గల్లంతవడం బాధాకరమని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.శనివారం గల్లంతైన గోపిరాజు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించి, ధైర్యం చెప్పారు. బోల్తా పడిన సమయంలో పడవలో ముగ్గురు కుటుంబ సభ్యులు ఉన్నట్లు తెలిసింది. నిన్నటి నుండి స్థానిక మత్స్యకారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, మచిలీపట్నం తీరంలో వేటకు వెళ్లే సమయంలో మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు



పడవల భద్రతను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించేలా చర్యలు తీసుకుంటామని, భద్రతా ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు.మరణించిన, గల్లంతైన గోపిరాజు కుటుంబ సభ్యులకు త్వరలోనే ఆర్థిక సాయం అందిస్తామని, అన్ని రకాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# ప్రతి ఏడాది సెప్టెంబర్ 24న శాంతి కళా పురస్కారం.

# యాంకర్,ఔత్సాహిక నటి శాంతికి ఘన నివాళి



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:ప్రముఖ యాంకర్ ఔత్సాహిక నటి పిల్లారిశెట్టి శాంతి పేరిట ప్రతి ఏడాది సెప్టెంబర్ 24న కళా రంగంలో ప్రతిభ కలిగిన ఒకరిని ఎంపిక చేసి 'శాంతి కళా పురస్కారం'అందజేయాలని నిర్ణయించినట్లు భావతరంగిణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు భవిష్య చెప్పారు ఆ సమస్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక వివేకానంద మందిరంలో నటి శాంతి సంతాప సభ నిర్వహించారు. శాంతి



సాంస్కృతిక సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు తన మరణానంతరం తన దేహాన్ని వైద్య కళాశాలకు దానం చేయాలని ముందుగా చెప్పటం ఆమె మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం అని పలువురు వ్యాఖ్యానించారు.దాదాపు చనిపోయే వరకు నాటకాల్లో నటించడం గొప్ప విశేషం అన్నారు సెప్టెంబర్ నెలలో మరణించిన ఆమె ఆగస్టు నెలలో కూడా ఉత్సాహంగా నాటకంలో నటించారని గుర్తు చేసుకున్నారు. ఇటీవల కాలంలో ''అభినయ' నాటకంలో (80 ఏళ్ల వృద్ధురాలిగా 50 ఏళ్ల తల్లిగా 25 ఏళ్ల యువతిగా )త్రిపాత్రాభినయం అద్భుతంగా అభినయించి ప్రశంసలందుకున్నారని పలువురు వక్తలు కొనియాడారు కార్యక్రమంలో గుత్తికొండ సుబ్బారావు, లంకిశెట్టి బాలాజీ, టీ పెద్దిరాజు, డాక్టర్ ధన్వంతరి ఆచార్య,మేడిశెట్టి యోగేశ్వరరావు, దత్తాత్రేయ శర్మ, రావినూతల సత్యనారాయణ ,అద్దేపల్లి ప్రసాద్ ,ఈశ్వరరావు మాస్టారు ,వై శ్రీరామ్, శాంతి భర్త దిలీప్, కే ఉమా, సింగరాజు కళ్యాణి ,విజయలక్ష్మి, గుడిపూడి రాధికా రాణి, ప్రభాకర్‌తదితరులు ప్రసంగించారు

# తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోండి.

బోట్లవానిపాలెంలో అంగన్వాడీ ఉత్సవం



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్: బందరు మండలం పరిధిలోని బోట్లవానిపాలెంలో ఆదివారం నాడు అంగన్వాడి ఉత్సవం నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఐసిడిఎస్ మచిలీపట్నం ప్రాజెక్టు పరిధిలో ని తాళ్లపాలెం సెక్టార్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెల 25వ తేదీ నుంచి ఈనెల ఏడో తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బోట్లావాని పాలెం అంగన్వాడీ కార్యకర్త పేపేటి ఉమాసుశీల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం గురించి తల్లులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు ఆశ వర్కర్లు కూడా పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం....జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం: శ్రీ వార్త న్యూస్:ఈ నెల 5వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్




రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు.అలాగే అర్జీదారులు ఎవవనిశీయుఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.అలాగే అర్జీదారులు క్యూఆర్ కోడ్ ద్వారా కూడా స్పందన తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## కూటమి పాలనలో ఆధ్యాత్మిక రంగంలో సువర్ణాధ్యాయం.....టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆధ్యాత్మిక రంగంలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తోందని, దేవాలయాల పవిత్రత, భక్తుల సౌకర్యాలకే పెద్దపీట వేస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ లు పేర్కొన్నారు.మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సిడింబి అగ్రహారంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు.

**కూటమి పాలనలో దేవాలయాల ప్రక్షాళన:**

గత వైసీపీ పాలనలో దేవాలయాలపై జరిగిన దాడులు, అపవిత్రతలను కూటమి ప్రభుత్వం సమూలంగా ప్రక్షాళన చేసిందని చెప్పారు. తిరుమల లడ్డుతో సహా అన్ని ప్రధాన ఆలయాల్లో స్వచ్ఛమైన ఆవు నెయ్యితోనే ప్రసాదాల తయారీ జరిగేలా ప్రమాణాలు తెచ్చారన్నారు. భక్తుల రాక 70 శాతం పెరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 111 దేవాలయాల్లో అన్నప్రసాద వితరణ, 65 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానం – రోజుకు 80 వేల మందికి ప్రసాదం, ఏటా రూ. 84 కోట్ల ఖర్చుఅర్చకుల గౌరవ వేతనం రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంపు – 6,137 ఆలయాలకు వర్తింపు, అదనంగా రూ. 73 కోట్లుటీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ. 750 కోట్లతో 5 వేల భజన మందిరాలు, ఇప్పటికే రూ. 267 కోట్లతో 1,270 మందిరాలకు అనుమతివిజయవాడ దసరా ఉత్సవాలు గ్లోబల్ స్థాయిలో:కృష్ణాజిల్లాలో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బీచ్ వద్ద 63 అడుగుల వినాయకుడి విగ్రహ ఏర్పాటు శుభపరిణామమని అన్నారు. రాబోయే విజయవాడ దసరా ఉత్సవాలను 'విజయవాడ ఉత్సవ్' పేరిట గ్లోబల్ స్థాయిలో నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారని, రాష్ట్రపతి, ప్రధానిని ఆహ్వానించారని తెలిపారు.ఆలయ ప్రాంగణాల్లోనే 50 వేల మంది చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాసం, 2027 గోదావరి పుష్కరాలను కుంభమేళా స్థాయిలో గ్రీన్ పుష్కరాలుగా నిర్వహణకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని చెప్పారు.

# సాగర తీర మహాగణపతి ఉత్సవాల విజయంలో మీడియా సహకారం ఎంతో అభినందనీయం

మహాగణపతి ఉత్సవాల విశేషాలను ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారు.

పాత్రికేయుల ఆత్మీయ అభినందన సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:సాగర తీర మహాగణపతి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మహాగణపతి ఉత్సవాల విశేషాలను ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చేరువ చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.సాగర తీర మహాగణపతి ఉత్సవాల విజయాన్ని పురస్కరించుకుని మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం మచిలీపట్నంలోని సువర్ణ కళ్యాణ మండపంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సాగర తీర మహాగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.సాగర తీర మహాగణపతి మహోత్సవాన్ని ప్రజలంతా భాగస్వాములై ఒక అద్భుతమైన కార్యక్రమంగా విజయవంతం చేయడంలో మీడియా అందించిన సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా ఉత్సవాల విశేషాలు విస్తృతంగా ప్రచారం పొందాయని, పలువురు వ్యక్తిగతంగా కార్యక్రమాలకు హాజరై వీడియోలు రూపొందించి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం అభినందనీయమన్నారు.మచిలీపట్నం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. త్వరలో మచిలీపట్నం తీరానికి పోర్టు రాబోతుండటం, ప్రతిష్ఠాత్మకమైన గోవా షిప్‌యార్డ్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించడం వంటి పరిణామాలు ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. సుమారు రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టులపై ముందడుగు పడుతోందన్నారు.మచిలీపట్నం భవిష్యత్తులో మహానగరంగా అభివృద్ధి చెందేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పట్టణ అభివృద్ధిలో ప్రజలు, వ్యాపార వర్గాలు, వివిధ సంస్థలు భాగస్వాములై 'ఇది మన నగరం, మన బాధ్యత' అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సాగర తీర మహాగణపతి ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు, అధికారులు, వివిధ వర్గాల ప్రజలు అందించిన సహకారాన్ని మంత్రి అభినందించారు. ఉత్సవాల్లో వినూత్న లైటింగ్, అలంకరణలు, కార్పెట్ ఏర్పాటు తదితర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు ఉత్సవాలకు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయని తెలిపారు.ఉత్సవాల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలు ముగిశాయని కమిటీ సభ్యులు భావించకుండా మచిలీపట్నం అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ సమష్టిగా పనిచేయాలని సూచించారు. మీడియా ప్రతినిధులు అందించిన సహకారం, ప్రోత్సాహానికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సాగర తీర మహాగణపతి ఉత్సవ కమిటీ చైర్మన్ చలమలశెట్టి నరసింహారావు, కోమరిగిరి చంద్రశేఖర్, వేమూరి బాలు, మొహర్ బాబా,కమిటీ ఇతర సభ్యులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి జయరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001